జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 19 ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 223 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



మీరు పనులు చేయకపోతే..

## న్యాయ వ్యవస్థ చూస్తూ కూర్చోవాలా?

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ, సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ కౌంటర్

2



## మే ఒకటి నుంచి శాటిలైట్ టోల్ వసూలు?

- క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం!
- ఫాస్టాగ్ ఆధారిత టోల్ విధానం స్థానంలో శాటిలైట్ టోల్ విధానాన్ని అమలు చేయనున్నట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం

2



## 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురండి

- విద్యా వ్యవస్థలో కులం పేరుతో దూషణలకు చెక్ పదాలంటే ఒక బలమైన చట్టాన్ని తీసుకురావాలి
- ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ

2

# ఒక్కో నెల.. ఒక్కో థీమ్



- 'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు
- ప్రతి నెల 3వ శనివారం ఏపీలో స్వచ్ఛ ఆంధ్ర
- ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్
- ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగింది.

ప్రజాజ్యోతి అమరావతి

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారు. ఏప్రిల్ నెల థీమ్ ను తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నాం. - మిగతా3లో



## బెట్టింగ్ యాప్‌లపై ఉక్కుపాదం మోపుతాం

- ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానంగా ఉంటుంది
- న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నాం
- బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయి
- బెట్టింగ్ యాప్‌లలో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు
- ఏపీ మంత్రి నారా లోకేష్

ప్రజాజ్యోతి అమరావతి

బెట్టింగ్ యాప్‌లపై ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎక్స్‌లో పెట్టిన ఒక పోస్టుపై లోకేష్ తీవ్రంగా రియాక్టయ్యారు. బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామన్న - మిగతా3లో

## ఎస్సీ వర్గీకరణపై ఏపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు

- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌ను ఏపీ గెజిట్‌లో పబ్లిష్ చేయాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- ఈ మేరకు శుక్రవారం జీవో ఎంఎస్ నెంబర్ 7ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ విడుదల
- గ్రూప్-1లో 12 కులాలకు 1 శాతం, గ్రూప్-2లో 18 కులాలకు 6.5 శాతం,గ్రూప్-3లో 29 కులాలకు 7.5 శాతం చొప్పున రిజర్వేషన్




3



## ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

- భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు
- స్వాగతించిన పవన్ కల్యాణ్
- భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని వెల్లడి
- మన ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధృవీకరణ అవసరం లేదని వివరణ

వివరాలు 3లో..

## ఆస్తి ఇవ్వకుండా మోసం చేశారు..

# న్యాయం చేయండి

- వినతులు స్వీకరించిన హోం మంత్రి అనిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాద్
- టీడీపీ కార్యాలయానికి వినతులతో పోటెత్తిన అర్జీదారులు
- అర్జీలు స్వీకరించిన నేతలు విచారించి న్యాయం జరిగేలా చూస్తామని బాధితులకు భరోసా
- అధికార్లతో ఫోన్లలో మాట్లాడి సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.



ప్రజాజ్యోతి అమరావతి

తన భర్త చనిపోయాక తన అత్తమామలు, మరదలు తాము కెనడాకు వెళ్తున్నామని.. వచ్చాక ఆస్తి ఇస్తామని చెప్పి తనను ఒట్టి చేతులతో పుట్టింటికి పంపి తనకు ఆస్తిని ఇవ్వకుండా వారు మోసం చేశారని.. గుంటూరు జిల్లా చేబ్రోలుకు చెందిన ముద్రబోయిన వెంకటేశ్వరమ్మ శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ లకు అర్జీ ఇచ్చి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్జీలు స్వీకరించిన నేతలు - మిగతా3లో

## తువాలులో చారిత్రక ఘట్టం... దేశపు తొలి ఏటీఎం ప్రారంభించిన ప్రధాని

- పసిఫిక్ దీవి తువాలులో తొలి ఏటీఎం కేంద్రం ఏర్పాటు
- ప్రారంభోత్సవానికి స్వయంగా హాజరైన ప్రధాని ఫెలెటి టియో
- దేశ చరిత్రలో ఇది కీలక మైలురాయి అని వెల్లడి
- సముద్ర మట్టం పెరుగుదలతో దేశం కనుమరుగయ్యే ప్రమాదం
- సంస్కృతి పరిరక్షణకు డిజిటల్ దేశంగా మారే ప్రయత్నాలు

2




## అమిత్ షా కాదు.. ఏ షా కూడా తమిళనాడును పాలించలేడు

- ఢిల్లీలోని ఏ శక్తి కూడా దక్షిణాది రాష్ట్రాన్ని ఎప్పటికీ పాలించలేదు
- 'నేను ఆయన (అమిత్ షా)కు సవాలు విసురుతున్నా
- ఢిల్లీ ముందు తమిళనాడు ఎన్నటికీ లొంగదు
- ఈడీ దాడులతో నేతలను భయపెట్టడం, పార్టీని విచ్ఛిన్నం చేసే ఫార్ములాలు తమిళనాడులో పని చేయవు
- తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్



2

# తువాలులో చారిత్రక ఘట్టం...
# దేశపు తొలి ఏటీఎం ప్రారంభించిన ప్రధాని

పసిఫిక్ మహాసముద్రంలోని చిన్న ద్వీప దేశం తువాలులో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ చరిత్రలోనే మొట్టమొదటి ఏటీఎం (ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్) సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ అరుదైన కార్యక్రమానికి ఆ దేశ ప్రధాని ఫెలెటి టెయో స్వయంగా హాజరై, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం విశేషం. ఏప్రిల్ 15న జరిగిన ఈ ప్రారంభోత్సవం, తువాలు దేశానికి ఒక గొప్ప విజయంగా నిలిచింది. ఆస్ట్రేలియా, హవాయి మధ్య ఉన్న తొమ్మిది దీవుల సమూహమే తువాలు. సుమారు 11,200 మంది జనాభా, కేవలం 10 చదరపు మైళ్ల విస్తీర్ణంతో ఇది ప్రపంచంలోని అతి చిన్న దేశాలలో ఒకటిగా ఉంది. ఇన్నాళ్లకు ఇక్కడ తొలి ఏటీఎం ఏర్పాటు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశ ప్రధాని ఫెలెటి టెయో మాట్లాడుతూ, ఇది దేశ చరిత్రలో చెప్పుకోదగ్గ మైలురాయి అని పేర్కొన్నారు. మార్పునకు ఇది కీలకమైన ముందడుగు అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. నేషనల్ బ్యాంక్ ఆఫ్ తువాలుకు పసిఫిక్ టెక్నాలజీ లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారం అందించి ఈ ఏటీఎంను ఏర్పాటు చేసింది. మరోవైపు, తువాలు తీవ్రమైన పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పెరుగుతున్న సముద్ర మట్టాల కారణంగా దేశ భూభాగం క్రమంగా కనుమరుగవుతోంది. ఇప్పటికే రాజధాని ప్రాంతంలోని 40 శాతం మేర సముద్రంలో కలిసిపోయిందని నివేదికలు చెబుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ దశాబ్దం చివరి నాటికి దేశం పూర్తిగా నీట మునిగిపోయే




ప్రమాదం ఉందని, గ్లోబల్ వార్మింగ్‌కు బలయ్యే తొలి దేశంగా తువాలు నిలవనుందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో, తమ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు తువాలు ప్రభుత్వం రెండేళ్ల క్రితమే ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశాన్ని డిజిటల్ రూపంలో భద్రపరిచేందుకు, 'డిజిటల్ నేషన్'గా మారేందుకు ప్రణాళి కలు సిద్ధం చేసింది. భౌతికంగా తువాలు కనుమరుగైనా, మెటావర్స్ వంటి అధునాతన సాంకేతికత ద్వారా తమ దేశ ప్రకృతి అందాలను, ప్రజల జీవనశైలిని ప్రపంచ పర్యాటకులు వీక్షించేలా ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో, దేశంలో తొలి ఏటీఎం ఏర్పాటు కావడం, డిజిటల్ దిశగా పడుతున్న అడుగుల్లో ఒకటిగా భావిస్తున్నారు.

# అమిత్ షా కాదు.. ఏ షా కూడా తమిళనాడును పాలించలేడు

**చెన్నై:** తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ బీజేపీపై మండిపడ్డారు. ఢిల్లీలోని ఏ శక్తి కూడా దక్షిణాది రాష్ట్రాన్ని ఎప్పటికీ పాలించలేదని అన్నారు. అమిత్ షా కాదు, ఏ షా కూడా తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు చేయలేడంటూ బీజేపీని సవాల్ చేశారు. తిరువళ్లూరు జిల్లాలో జరిగిన బహిరంగ కార్యక్రమంలో సీఎం ఎంకే స్టాలిన్ మాట్లాడారు. అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు నేపథ్యంలో 2026 ఎన్నికల్లో తమిళనాడులో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఆయన కొట్టిపారేశారు. 'నేను ఆయన (అమిత్ షా)కు సవాలు విసురుతున్నా. ఢిల్లీ ముందు తమిళనాడు ఎన్నటికీ లొంగదు. ఒక్క అమిత్ షా మాత్రమే కాదు, ఏ షా కూడా తమిళనాడును పాలించలేరు' అని అన్నారు. కాగా, బీజేపీ ఎన్నికల వ్యూహాలను సీఎం స్టాలిన్ తోసిపుచ్చారు. ఈడీ దాడులతో



నేతలను భయపెట్టడం, పార్టీని విచ్ఛిన్నం చేసే ఫార్ములాలు తమిళనాడులో పని చేయవని అన్నారు. 'మీరు కలిగించే అన్ని అడ్డంకులను చట్టబద్ధంగా మేం విచ్ఛిన్నం చేస్తాం. మిమ్మల్ని మీరు మోసం చేసుకోకండి. 2026లో మళ్లీ ద్రవిడ నమూనా ప్రభుత్వమే ఏర్పడుతుంది' అని అన్నారు. మరోవైపు తమిళనాడు ఎప్పుడూ ఢిల్లీ నియంత్రణలో లేదని, అలా ఉండబోదని సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. 'ఢిల్లీ ముందు తలవంచడానికి మేం బానిసలం కాదు. ముత్తువేల్ కరుణానిధి స్టాలిన్ జీవించి ఉన్నంత వరకు మీ ప్రణాళికలు పనిచేయవు' అని అన్నారు. తాము అడిగేవి కేకలు కాదని తమిళనాడు హక్కులని చెప్పారు. 'నేను సీటు కోసం ఎవరి ముందు ఏడవను లేదా మోకాళ్లపై పడను' అని ప్రధాని మోదీకి కౌంటర్ ఇచ్చారు. కాగా, ఆత్మగౌరవం, ధైర్యం, గర్వంతో తమ భూమి నిండి ఉన్నదని స్టాలిన్ అన్నారు. 'ఇక్కడ ఒక్కడిని బెదిరించి, పొత్తులు పెట్టుకుని మీరు గెలువగలరా? మీకు కావాల్సిన వారందరినీ తెచ్చుకోండి.. చూద్దాం' అంటూ బీజేపీకి సవాల్ విసిరారు.

# మస్క్ గురించి పుతిన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**ఆశ్చర్యపోతున్న విశ్లేషకులు!**

**ఎలాన్ మస్క్‌ను ప్రశంసించిన రష్యా అధ్యక్షుడు పుతిన్**

**సోవియట్ అంతరిక్ష మార్గదర్శకుడు సెర్గీ కొరోలెవ్‌తో పోలిక**

**అంగారక గ్రహంపై మస్క్ ప్రణాళికలను ప్రస్తావించిన పుతిన్.**

**మస్క్ లాంటి వ్యక్తులు అరుదని, వారి ఆలోచనలు గొప్పవని వ్యాఖ్య.**

టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌పై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అనూహ్యంగా ప్రశంసల వర్షం కురిపించారు. మస్క్‌ను సోవియట్ యూనియన్ అంతరిక్ష ప్రయోగాల ఆద్యుడు, ప్రముఖ ఇంజనీర్ సెర్గీ కొరోలెవ్‌తో పోల్చడం విశేషం. తీవ్రమైన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఉక్రెయిన్ వివాదంపై మస్క్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రష్యా అంతరిక్ష విధానంపై విద్యార్థులతో జరిగిన ఒక సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ ఎలాన్ మస్క్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంగారక గ్రహంపై కాలనీ ఏర్పాటు చేయాలనే మస్క్ ప్రతిష్టాత్మక లక్ష్యాలను పుతిన్ గుర్తించారు. "అమెరికాలో ఒక వ్యక్తి ఉన్నారు, ఆయనకు అంగారక గ్రహం అంటే తీవ్రమైన ఆసక్తి అని చెప్పవచ్చు. మానవాళిలో ఇలాంటి వ్యక్తులు చాలా



అరుదుగా కనిపిస్తారు. వారు ఒక నిర్దిష్టమైన ఆలోచనతో నిమగ్నమై ఉంటారు. ఈరోజు వారి ఆలోచనలు నమ్మశక్యంగా అనిపించకపోయినా, కాలక్రమేణా అవి తరచుగా వాస్తవ రూపం దాలుస్తాయి" అంటూ మస్క్‌ను ఉద్దేశించి పుతిన్ వ్యాఖ్యానించినట్లు రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ టాస్ వెల్లడించింది. కాగా, ఒక ప్రముఖ పాశ్చాత్య పారిశ్రామికవేత్త పట్ల రష్యా అధినేత ఇలాంటి సానుకూల వ్యాఖ్యలు, ముఖ్యంగా అభినందన పూర్వక వ్యాఖ్యలు చేయడం అరుదని విశ్లేషకులు భావిస్తున్నారు. స్పేస్‌ఎక్స్ సీఈఓగా ఎలాన్ మస్క్ వాణిజ్య అంతరిక్ష పోటీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. పునర్వినియోగ రాకెట్ టెక్నాలజీని అభివృద్ధి చేయడం, నాసా వంటి సంస్థలకు కీలక భాగస్వామిగా మారడం, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి మానవసహిత యాత్రలను విజయవంతంగా నిర్వహించడం వంటి ఘనతలు సాధించారు. అంగారక గ్రహంపై మానవ ఆవాసాలు ఏర్పాటు చేయాలనేది ఆయన చిరకాల స్వప్నం. అయితే, పుతిన్ ఈ ప్రశంసలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా మస్క్‌ను 'ఒక అసాధారణ వ్యక్తి' అని అభివర్ణించారు. కానీ, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసినప్పటి నుంచి, మస్క్ చేసిన కొన్ని వ్యాఖ్యలు మాస్కోకు అనుకూలంగా ఉన్నాయనే విమర్శలు వచ్చాయి. ఆయన ప్రతిపాదించిన శాంతి ప్రణాళికలు రష్యా ప్రయోజనాలను కాపాడేలా ఉన్నాయని కొందరు విమర్శించారు. అంతేకాకుండా, స్పేస్‌ఎక్స్‌కు చెందిన స్టార్‌లింక్ ఉపగ్రహ నెట్‌వర్క్ కూడా భౌగోళిక రాజకీయ చర్చల్లో కేంద్ర బిందువుగా మారింది. ఈ నేపథ్యంలో పుతిన్ ప్రశంసలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# అధికారులకు హెూలీ పార్టీ ఇచ్చి,
# బిల్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన సీఎస్!


**హిమాచల్ ప్రదేశ్ చీఫ్ సెక్రటరీ ప్రభోద్ సక్సేనా హోలీ పార్టీ బిల్లుపై వివాదం**

**ఐఏఎస్ అధికారులు, వారి కుటుంబాల విందుకు రూ.1.22 లక్షల ఖర్చు**

**బిల్లును చెల్లింపు కోసం సాధారణ పరిపాలన విభాగానికి పంపిన వైనం!**

**ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్.**

హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) ప్రభోద్ సక్సేనా తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఆయన ఐఏఎస్ అధికారులు, వారి కుటుంబ సభ్యుల కోసం హోలీ సందర్భంగా ఏర్పాటు చేసిన విందుకు అయిన ఖర్చును ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించాలని కోరడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సక్సేనా మార్చి 31న సీఎస్ ఆ పదవీ విరమణ చేయాల్సి ఉండగా, ఆరు నెలల పొడిగింపు పొందిన సక్సేనా, మార్చి 14న సిమ్లాలోని ప్రభుత్వ ఆధ్వర్యంలోని హోటల్ హాలిడే హోమ్‌లో ఈ విందు ఏర్పాటు చేశారు.



దీనికి అయిన రూ.1.22 లక్షల బిల్లును చెల్లింపు కోసం సాధారణ పరిపాలన విభాగానికి పంపినట్లు సమాచారం. ఈ బిల్లు వివరాలు చూస్తే, 77 మంది ఐఏఎస్ అధికారులు, వారి కుటుంబ సభ్యుల భోజనానికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున, 22 మంది డ్రైవర్ల భోజనానికి ఒక్కొక్కరికి రూ.585 చొప్పున ఖర్చయింది. వీటితో పాటు ట్యాక్సీ ఛార్జీల కింద రూ.11,800, పన్నులు మరియు ఇతర ఛార్జీల కింద రూ.22,350 కలిపి మొత్తం రూ.1.22 లక్షల బిల్లును రూపొందించారు. ఇది అధికారిక విందా లేక వ్యక్తిగత పార్టీనా అని సాధారణ పరిపాలన విభాగం కార్యదర్శి రాజేష్ శర్మను ప్రశ్నించగా, దీనికి చీఫ్ సెక్రటరీనే సరైన సమాధానం చెప్పగలరని ఆయన బదులిచ్చారు. మరి రూ.1.22 లక్షల బిల్లు ఎవరు చెల్లిస్తారని అడగ్గా, "తుది అధికారం ఆదేశాల మేరకే చెల్లింపులు జరుగుతాయి. మీరు చీఫ్ సెక్రటరీనే అడగాలి" అని ఆయన పేర్కొన్నారు.

**ఇది స్పష్టమైన ఉల్లంఘన... విచారణకు బీజేపీ డిమాండ్**

ప్రభుత్వ నిధులతో చీఫ్ సెక్రటరీ ప్రభోద్ సక్సేనా హోలీ పార్టీ నిర్వహించారన్న ఆరోపణలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే బిక్రమ్ ఠాకూర్ గురువారం మాట్లాడుతూ, ఇది ప్రజాస్వామ్య విలువలు, నైతిక ప్రమాణాలు, పరిపాలనా మర్యాదలను స్పష్టంగా ఉల్లంఘించడమే అని అన్నారు. రాష్ట్రం ఇప్పటికే లక్ష కోట్ల రూపాయల అప్పుల్లో ఉందని, ఇలాంటి తరుణంలో ప్రభుత్వం, బ్యూరోక్రసీ సామాన్యుల కష్టాలను పట్టించుకోకుండా విలాసాలకు పాల్పడటం దారుణమని విమర్శించారు. ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## 'మీరు పనులు చేయకపోతే.. న్యాయ వ్యవస్థ చూస్తూ కూర్చోవాలా?'



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతిని ఆదేశించే అధికారం న్యాయ వ్యవస్థకు లేదని , సుప్రీంకోర్టు సూపర్ పార్లమెంట్‌గా వ్యవహరించవద్దని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ, సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ కౌంటరిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిర్దేశించబడిన పనులను ఆయా శాఖలు సరిగా చేయలేని పక్షంలో న్యాయవ్యవస్థ అనేది చూస్తూ కూర్చోదని స్పష్టం చేశారు. ఈ రోజు(శుక్రవారం) ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన కపిల్ సిబాల్.. 'కార్యనిర్వాహక శాఖ తన పని తాను చేయకపోతే జోక్యం చేసుకునే హక్కు న్యాయవ్యవస్థకు ఉంది. అది ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకు కల్పించబడిన స్వతంత్ర హక్కు. కార్యనిర్వాహక శాఖ దాని పని అది చేయకపోతే అప్పుడు న్యాయవ్యవస్థ కచ్చితంగా జోక్యం చేసుకుంటుంది. అది కోర్టులకు కల్పించబడ్డ ప్రాథమిక హక్కు. ఈ దేశంలోని ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ అనేది స్వతంత్రంగా పని చేస్తుంది' అని పేర్కొ?న్నారు. 'ఉప రాష్ట్రపతి వ్యాఖ్యలు నన్ను దిగ్భ్రాంతికి, ఆశ్చర్యానికి గురి చేశాయి. ప్రస్తుత రోజులల్లో దేశంలో ఎవరైనా దేనిపైనైనా నమ్మకం ఉంచుతున్నారంటే అది న్యాయవ్యవస్థే. మన దేశంలో రాష్ట్రపతికి పెద్దగా ప్రాధాన్యత ఉండదు. నామమాత్రంగానే వ్యవరిస్తారు. కేవలం క్యాబినెట్ సలహాలతోనే రాష్ట్రపతి ముందుకు వెళతారు. అంతేకానీ ఇక్కడ రాష్ట్రపతికి ఎటువంటి వ్యక్తిగత అధికారాలు లేవు' అని కపిల్ సిబాల్ స్పష్టం చేశారు.

**జగదీప్ ధన్‌ఖడ్ ఏమన్నారంటే..**

రాష్ట్రపతిని ఆదేశించే అధికారం న్యాయ వ్యవస్థకు లేదని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు సూపర్ పార్లమెంట్‌గా వ్యవహరించవద్దని. ప్రజాస్వామ్య వ్యవస్థలపై సుప్రీంకోర్టు అణు క్షిపణి ప్రయోగించాలనుకోవడం సమంజసం కాదన్నారు. పరిశీలన కోసం రాష్ట్ర గవర్నర్లు పంపించిన బిల్లులపై నిర్ణయం తీసుకొనే విషయంలో రాష్ట్రపతికి గడువు నిర్దేశిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలివ్వడం పట్ల జగదీప్ ధన్‌ఖడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఇది నిజంగా ఆందోళనకరమని అన్నారు. ఇలాంటి పరిణామం కోసం మనం ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేసుకోలేదన్నారు. సుప్రీంకోర్టుకు అలాంటి ఆదేశాలిచ్చే అధికారం ఎక్కడిదని ఆక్షేపించారు. గురువారం రాజ్యసభలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థ చేయాల్సిన పనులను న్యాయ వ్యవస్థ చేయాలనుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అసలు మనం ఎక్కడికి వెళ్తున్నాం? ఈ దేశంలో ఏం జరుగుతోంది? అని నిలదీశారు.

## మే ఒకటి నుంచి శాటిలైట్ టోల్ వసూలు?



దేశవ్యాప్తంగా మే ఒకటి నుంచి శాటిలైట్ టోల్ వసూలు చేయనున్నట్లు వచ్చినట్లు వార్తలపై కేంద్రం స్పందించింది. ఈ విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ శుక్రవారం స్పష్టం చేసింది. అయితే, ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ ఆధారిత టోల్ విధానం స్థానంలో శాటిలైట్ టోల్ విధానాన్ని అమలు చేయనున్నట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం ఈ క్రమంలో కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆపాల్సిన అవసరం లేకుండా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ విధానాన్ని తొలుత ఎంపిక చేసిన టోల్‌ప్లాజాల వద్ద ఫిక్స్ చేస్తారు.

ఇందులో ఏఎన్‌పీఆర్‌తో పాటు ఫాస్టాగ్‌ని కలిపి సేవలందిస్తారు. అంటే ఏఎన్‌పీఆర్ కెమెరాలు వాహనం నంబర్ ప్లేట్లను గుర్తిస్తే.. వాహనాలను నిలపాల్సిన అవసరం లేకుండానే ఫాస్టాగ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ద్వారా టోల్‌ని వసూలు చేయనున్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఈ-నోటీసులు జారీ చేయనున్నారు. ఫాస్టాగ్ రద్దు, పెనాల్టీలు విధించనున్నారు. అయితే, ఎప్పటి నుంచి అమలు చేయనున్నారనే విషయంపై కేంద్రం స్పష్టత ఇవ్వలేదు. అయితే, టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగాల్సిన అవసరం లేకుండా.. ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు మంత్రిత్వశాఖ పేర్కొంది.

## 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురండి

**న్యూఢిల్లీ:** కర్ణాటక రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్యకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విన్నవించారు. ఈ మేరకు సిద్ధరామయ్యకు ఒక లేఖ రాశారు రాహుల్ గాంధీ. విద్యా వ్యవస్థలో కులం పేరుతో దూషణలకు చెక్ పడాలంటే ఒక



బలమైన చట్టాన్ని తీసుకురావాలని, దీనిలో భాగంగా కర్ణాటకలో రోహిత్ వేముల పేరుతో ఒక చట్టాన్ని చేసి దాన్ని అమలు చేయాలని రాహుల్ కోరారు. రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ సైతం కుల వివక్షను ఎదుర్కొన్నారనే విషయాన్ని రాహుల్ ఇక్కడ ప్రస్తావించారు. ఆ సమయంలోనే కాదు.. నేటికీ ఇంకా కుల వివక్ష ఉందని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేయాలని సిద్ధరామయ్యను కోరారు. ఈ చట్టం చేయడానికి సిద్ధరామయ్య అంగీకరించి అమలు చేస్తారని ఆశిస్తున్నట్లు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఏ స్థాయిలో విద్యార్థి అయినా కుల వివక్షకు గురైతే అది నిజంగా సిగ్గు చేటన్నారు. దళితులు, ఆదివాసీలు, ఓబీసీ కులాలు ఈ తరహా కుల వివక్షను ఎదుర్కొనే వారిలో ముందు వరసలో ఉన్నారన్నారు. ప్రధానంగా విద్యాస్థాయిలోనే ఈ కుల వివక్షకు గురి కావడం అధికంగా ఉందన్నారు. నవనాగరిక సమాజంలో ఇప్పటికే లక్షల మంది కుల వివక్ష బారిన పడుతున్నారన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న రోహిత్ వేముల అనే విద్యార్థి ఇక్కడ కులం పేరుతో హత్య చేయబడ్డాడని రాహుల్ ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రోహిత్ వేముల.. 2016లో బలవన్మరణానికి పాల్పడ్డాడు. హెచ్‌సీయూ విద్యార్థి అయిన రోహిత్ వేముల.. వేధింపులు కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడనే ఆరోపణల నేపథ్యంలో ఆ సమయంలో దళిత సంఘాలు ఉద్యమించాయి.

# ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

భారతదేశపు అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రాని చోటు దక్కడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని, సనాతన ధర్మం ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని, దేశ సంస్కృతే దాని అసలు సిసలు ఆత్మ వంటిదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీమద్ భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనల నుంచి భరతముని నాట్యశాస్త్రం వరకు మన నాగరికత ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని ఆయన




గుర్తుచేశారు. ఈ ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేనప్పటికీ, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు మన సమిష్టి విశ్వాసాన్ని, నమ్మకాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిబద్ధత వల్లే భారత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సారాంశానికి ప్రపంచ వేదికపై తగిన గౌరవం లభిస్తోందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. వారి నాయకత్వంలో భారతదేశపు గొప్పతనం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. భారతీయ కీర్తి ప్రతిష్టలను, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భావి తరాలకు అందించేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# లిక్కర్ స్కామ్... అందరూ డూమ్మాలే

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ స్కాం నిందితులు సిఐడీని అసుల లెక్క చేయడం లేదు. స్కాంలో కీలక నిందితులుగా చెబుతున్న ఒక్కరంటే ఒక్కరు కూడా ఇప్పటి వరకూ పోలీసుల ఎదుట విచారణకు హాజరు కాలేదు. చాలా మమందిని విచారణకు పిలుస్తూ నోటీసులు జారీ చేస్తున్నారు. కానీ పోలీసుల నోటీసుల్ని అందుకని వాటిని గౌరవించిన వారు ఒక్కరూ లేరు. తమకు ముందుగా నిర్ణయించిన పనులు ఉన్నాయని తాము .. మీరు చెప్పిన తేదీల్లో రాలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. విజయసాయిరెడ్డికి సీఐడీ సాక్షిగా నోటీసులు జారీ చేసింది. ఆయన పద్దెనిమిదో తేదీన హాజరు కావాల్సి ఉంది. అయితే తాను పదిహేడునే వస్తానని సీఐడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. హఠాత్తుగా గురువారం ఉదయం అనివార్య కారణాలతో తాను రావడం లేదని సమాచారం ఇచ్చారు. సీఐడీ అధికారులు ఈ సమాచారాన్ని సీరియస్ గా తీసుకుంటారో లేదో కానీ.. ఆయన కోసం శుక్రవారం ఎదురు చూసే అవకాశాలు ఉన్నాయి.లిక్కర్ స్కాంలో మరో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డికి కూడా సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శనివారం విచారణకు రావాలని మిథున్ రెడ్డికి సీఐడీ సిట్ నోటీసులు పంపింది. ఆయనకు రిలీఫ్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరిస్తే సుప్రీంకోర్టుకెళ్లారు. అక్కడ ముందస్తు బెయిల్ లభించింది. విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ మిథున్ రెడ్డి మాత్రం శనివారం తనకు చాలా పనులు ఉన్నాయని.. ఆ పనుల్లో సీఐడీ విచారణ లేదని అంంటున్నారు. రాజ్ కసిరెడ్డి కోసం సీఐడీ సిట్ అధికారులు హైదరాబాద్‌లో వెదుకుతు న్నారు. ఆయన ఇళు ,, కార్యాలయాలతో సహా బంధువుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. అయితే ఆయన దొరకలేదు. ఆయనకు నాలుగోసారి నోటీసులు జారీచేశారు. హైకోర్టులో అరెస్టు నుంచి రక్షణ లభించనప్పటి నుండి రాజ్ కసిరెడ్డి పరారీలో ఉన్నారు. రాజ్ కసిరెడ్డికి ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం దాటిపోయే అవకాశాలు దాదాపుగా ఉండవు. అంతకు ముందే ఆయన విదేశాలకు వెళ్తే ఏమీ చేయలేరు..కానీ ఆయన ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియదు.లిక్కర్ స్కాం చాలా సీరియస్ ఇష్యూ అని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే దర్యాప్తు సంస్థల్లో మాత్రం అంత దూకుడు కనిపించడం లేదు. నోటీసులు జారీ చేస్తున్నారు కానీ.. ఒక్కరంటే ఒక్కరూ హాజరు కాకపోవడం.. దర్యాప్తు సంస్థలు కూడా అతం సీరియస్ గా తీసుకోకపోవడం చర్చనీయాంశమవుతోంది.

**సీబీఐకి కేసు**

ఆంధ్రప్రదేశ్‌లో మద్యం విధానం పేరుతో జరిగింది ఘోరమైన దోపిడీ అని టీడీపీ మొదటి నుంచి ఆరోపిస్తోంది. మద్యం విధానం మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుని చీప్ లిక్కర్ ను అత్యంత ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రజల్ని నిలువు దోపిడీ చేశారని అనేక సార్లు మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో ఒక్క పాత బ్రాండ్ అమ్మకానికి లేదు. అన్నీ వైసీపీ నేతల డిస్టిలరీల్లో తయారయ్యే ఊరూపేరూ లేని మద్యాన్ని అమ్మారు. టార్గెట్లు పెట్టి మరీ అమ్మించారు. వాటిలో విష రసాయనాలు ఉన్నాయని నివేదికలు వచ్చినా పట్టించుకోలేదు. నగదు లావాదేవీలు మాత్రమే జరిపారు.




మద్యం దుకాణాల్లో వైసీపీ నేతలు మాత్రమే ఉన్నారు. మద్యం తయారీ , రవాణా, అమ్మకాలు మొత్తం వైసీపీ గుప్పిట్లో ఉన్నాయి. మద్యం ఎవరు తయారు చేశారు..ఎవరి గుప్పిట్లో తయారీ ఉంది.. వంటి వివరాలన్నీ బయటకు వచ్చాయి. స్వయంగా ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి కూడా గతంలో బయట పెట్టారు. ఇప్పటికే కేంద్రానికి లెక్క లేనన్ని ఫిర్యాదులు అందాయి. ఆధారాలతో సహా టీడీపీ ఫిర్యాదు చేసింది. రఘురామ స్వయంగా ల్యాబుల్లో మద్యాన్ని టెస్టులు చేయించి రిపోర్టులు కేంద్రానికి సమర్పించారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రముఖ మద్యం కంపెనీలు కూడా .. కేంద్రానికి ఫిర్యాదు చేశాయి. గడిచిన ఐదేళ్లలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు. దీంతోపాటు విద్యుత్ సెక్టార్‌లో స్మార్ట్ మీటర్లు, ఖఖంల్లో భారీ కుంభకోణాలు జరిగినట్లు బీజేపీ నేతలు చంద్రబాబుకు సూచించినట్లు చెప్పారు. సాంఘీక సంక్షేమ శాఖలోనూ అవినీతి జరిగిందని, వైసీపీ అవినీతిపై సీబీఐ, ఈడీలకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ నేతలు వెల్లడించారు. లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు ఆమె లేఖ రాశారు. ఈ మేరకు.. లిక్కర్ పేరుతో వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారని, ఏపీలో నాణ్యమైన లిక్కర్ అందించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. పురందేశ్వరి ప్రధానంగా లిక్కర్ కేసుపైనే దృష్టి పెట్టారు. వైసీపీ ప్రభుత్వం ఓడిపోగానే బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న వాసుదేవరెడ్డి పారిపోయే ప్రయత్నం చేశారు. తనతో పాటు చాలా రికార్డుల్ని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆయన దొరికిపోయారు. ఆయనపై ఇప్పటికే సీఐడీ కేసు నమోదయింది. రైల్వే సర్వీస్‌కు చెందిన ఆయనను వైసీపీ నేతలు ఏపీకి పిలిపించి.. ఆయన కేంద్రంగానే మద్యం దందా చేశారు. వేల కోట్ల ఈ మద్యం స్కాంలో మొత్తం వాసుదేవరెడ్డినే ప్రధాన పాత్రధారి అనే అనుమానాలు . అయితే ఆయన కేవలం సంతకాలకే పరిమితమని.. కొంత కమిషన్ ఇచ్చి మిగతా అంతా నాటి ప్రభుత్వ పెద్దలే తీసుకునేవారని ఆయన సీఐడీ అధికారులకు వాంగ్మూలం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. తన జీవితం కూడా పూర్తిగా జైలుకు పరిమితమవుతుందన్న అంచనాతో ఆయన మొత్తం వివరాలు బయట పెట్టేందుకు సిద్ధమయ్యారని అయన అప్రూవర్ గా మారుతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఐదేళ్ల పాటు సాగిన దోపిడీ వ్యవహారం అంతా పూసగుచ్చినట్లుగా వివరించి... అసలు నిందితుల్ని జైలుకు పంపి.. తాను బయటపడేందుకు ఏపీబీసీఎల్ మాజీ ఎడీ వాసుదేవరెడ్డి సిద్ధమయ్యారని అంటున్నారు. ఏపీలో దర్యాప్తు సంస్థలు లిక్కర్ కేసుపై దర్యాప్తు చేస్తే.. అది కక్షసాధింపుగా ప్రచారం చేస్తారు. కానీ సీఐడీ విచారణలో వాసుదేవరెడ్డి వద్ద దొరికిన సాక్ష్యాలకు.. తమ వద్ద ఉన్న సాక్ష్యాలతో సీబీఐ విచారణచేయిస్తే.. అసలు కింగ్ పిన్ దొరికిపోతారని టీడీపీ నేతలు భావిస్తున్నారు. తాము కక్షసాధింపులకు పాల్పడ్డారనే అపవాదు రాకుండానేరుగా సీబీఐ విచారణకు సిఫారసు చేసే అవకాశాలు ఉన్నాయి. బీజేపీ నేతలు కూడా ఇదే స్కాంలో విచారణ కోసం పట్టుబడుతూండటంతో.. చంద్రబాబు కూడా సీబీఐకి అప్పగిస్తేనే మంచిదన్న ఆలోచనకు వచ్చినట్లుగా చెబుతున్నారు. అదే సమయంలో.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ తోసంబంధం ఉన్న అరబిందో శరత్ చంద్రారెడ్డి కంపెనీ కూడా ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించినట్లుగా ఇప్పటికే పత్రాలు బయటకు వచ్చాయి. అనుకున్నట్లుగా జరిగితే జగన్మోహన్ రెడ్డి పై సీబీఐ ఫ్రెష్ కేసులు రెడీ చేయడం ఖాయమేనని అనుకోవచ్చు.

# గోశాలలో ఏం జరుగుతోంది

**తిరుమల :** తిరుమల గోశాలలో భారీ సంఖ్యలో ఆవులు చనిపోయాయని వైసీపీ ఆరోపణలు చేస్తుంటే అలాంటివి జరగలేదని టీటీడీతోపాటు , కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. తిరుమలలో ఉన్న శ్రీవెంకటేశ్వర గోసంరక్షణ శాలను 1956లో ఏర్పాటు చేశారు. గోవులను రక్షించేందుకు, తిరుమలలో వినియోగించే పాలు ఇతర ఉత్పత్తుల కోసం ఇక్కడ ఈ గోశాలను ఏర్పాటు చేశారు. దీని నిర్వహణ కోసం 2004లో శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టును ఏర్పాటు చేశారు. దీన్ని మొదట డైరీ ఫామ్‌గా స్టార్ట్ చేశారు. తిరుపతికి సమీపంలో 400 ఎకరాల్లో ఉంది గోశాల. ఈ గోవులకు సంబంధించిన పూర్తి బాధ్యతలు టీటీడీ చూసుకుంటుంది. ఇప్పుడు 200లకుపైగా ఆవులు ఉన్నాయనే మరో మూడు వందలు రాబోతున్నట్టు టీటీడీ అధికారులు చెబుతున్నారు. వాటి సంరక్షణకు మాత్రం పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు టీటీడీ చెబుతోంది. ఇక్కడి ఆవుల పరిరక్షణకు ప్రత్యేకంగా లేటెస్ట్ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బందిని నియమించారు. ఈ గోశాలలో రోజుకు నాలుగు వేల లీటర్ల వరకు పాలు ఉత్పత్తి అవుతున్నట్టు తెలుస్తోంది. టీటీడీకి చాలా మంది భక్తులు భారీగా విరాళాలు ఇస్తుంటారు. కొందరు నగదు రూపంలో మరికొందరు ఆభరణాల రూపంలో ఇంకొందరు భూముల రూపంలో విరాళాలు ఇస్తుంటారు. మరికొందరు భక్తులు గోవులను కూడా స్వామికి



సమర్పిస్తుంటారు. టీటీడీకి ఆవులను దానం చేయడానికి ఓ ప్రక్రియ ఉంటుంది. హుండీలో డబ్బులు వేసినంత ఈజీగా ఇది ఉండదు. మీరు అవును దానం చేయాలంటే ముందుగా టీటీడీ కాల్ సెంటర్ 0877-22777777 నెంబర్‌కు ఫోన్ చేయాల్సి ఉంటుంది. వారికి పూర్తి వివరాలు చెప్పి అపాయింట్మెంట్ తీసుకోవాలి. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ లేదా టీటీడీ అధికారులను సంప్రదించవచ్చు. లేకుంటే శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్ట్ ను కూడా సంప్రదించి ఆవులు దానం చేయవచ్చు. టీటీడీ తీసుకొచ్చిన గోవింద తిరుపతి తిరుమల యాప్ ద్వారా కూడా వివరాలు పొందుపరిచి గోవులను దానం చేయవచ్చు. ఇలా అపాయింట్మెంట్ తీసుకున్న తర్వాత మీరు దానం చేయాలనుకునే ఆవును గోశాలకు తరలించాలి. ఇలా తరలించిన ఆవులకు అక్కడి అధికారులు రకరకాల పరీక్షలు చేస్తారు. బ్రూసెల్లోసిస్ పరీక్షల్లో నెగటివ్ వచ్చే ఆవు ఆరోగ్యంగా ఉంటేనే స్వీకరిస్తారు. అందులోనీ దేశీయ జాతి అవులను మాత్రమే దానంగా స్వీకరిస్తారు. గోవులతోపాటు నగదు విరాళం ఇచ్చే వాళ్లకు గోకులాష్టమిరోజున గోపూజలో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. ప్రత్యేక దర్శనం కూడా ఉంటుంది. తిరుమల స్వామి వారికి రెగ్యులర్‌గా జరిగే పూజల్లో ఈ గోశాల నుంచి ఉత్పత్తి అయ్యే పదార్థాలనే ఎక్కువగా వాడుతుంటారు. తిరుమల గోశాల నుంచి వచ్చే పంచగవ్య ఉత్పత్తులను నమామి గోవింద పేరుతో విక్రయిస్తున్నారు.

## బెట్టింగ్ యాప్‌లపై ఉక్కుపాదం మోపుతాం

-మొదటిపేజీ తరువాయి

లోకేష్.. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేదానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానంగా ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని, బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. అనేక మంది బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులై ఆర్థికంగా దెబ్బతింటున్నారని, ఇటువంటి పరిస్థితి నుంచి వారిని కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బెట్టింగ్ యాప్‌లలో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. “బెట్టింగ్ యాప్‌లు జీవితాలను నాశనం చేస్తున్నాయి. జూదానికి బానిసైన యువత నిరాశలోకి నెట్టబడుతున్నారని నేను వందలాది హృదయ విదారక ఘటనలు వింటున్నాను. ఇది ఆపాలి. దీర్ఘకాలిక పరిష్కారం ఏమిటంటే నిరంతర అవగాహన, ఇంకా.. బెట్టింగ్ యాప్‌లపై కఠినంగా వ్యవహరించడం. మొత్తం దేశానికే ఒక ఉదాహరణగా నిలిచే సమగ్ర బెట్టింగ్ వ్యతిరేక విధానంపై కృషి చేస్తున్నాం. ఈ ముప్పును అంతం చేయడానికి అన్ని చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తాము.” అని సదరు పోస్టులో లోకేష్ చెప్పారు.

## ఒక్కో నెల ఒక్కో థీమ్

-మొదటిపేజీ తరువాయి

ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి ‘ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం’ థీమ్ ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుంది. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నాను. ఎక్కడికక్కడ ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి. వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి.. వారి సేవలను వినియోగించుకోండి. ‘రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్” అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలి. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నాను” అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## ఆస్తి ఇవ్వకుండా మోసం చేశారు.. న్యాయం చేయండి

-మొదటిపేజీ తరువాయి

విచారించి న్యాయం జరిగేలా చూస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. అధికార్లతో ఫోన్లలో మాట్లాడి సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం కోనంగిపల్లి గ్రామానికి చెందిన పేసం మధు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ పార్టీకి



చెందిన పి. రామిరెడ్డి అనే వ్యక్తి పచ్చికాపల్లంగ్రామంలో ప్రభుత్వ పోరంబోకు భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా.. పక్కనే తన తల్లిగారి పేరుమీద ఉన్న పట్టా భూమిని కూడా కబ్జా చేసేందుకు యత్నిస్తున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా బుచ్చి రెడ్డిపాళెం గ్రామానికి చెందిన షేక్ మునీర్ బాషా గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలోని ఖాజీనగర్ కాలనీ నందు గల ఝ%జూబజూ% ఉర్దు ప్రైమరీ స్కూల్ నందు 8వ తరగతి వరకు కలదని ఇందులో 9,10వ తరగతి విద్యార్థులు కూడా చదువుకునేలా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మొర్సుమిల్లి గ్రామానికి చెందిన బోజర్ల వెంకట కోటేశ్వరరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞుప్తి చేస్తూ.. తమ గ్రామంలోని హిందూ స్మశానవాటికను, అలాగే చిన్నచెరువును కబ్జాదారులు ఆక్రమించుకున్నారని.. వాటిని కబ్జా నుండి విడిపించాలని కోరాడు. గుంటూరు జిల్లా తెనాలి మండలం సుల్తానాబాద్ గ్రామానికి చెందిన పావులూరి లక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పూర్వం నుండి వెళ్తున్న దారిగుండా తమ భూమిలోకి వెళ్లకుండా నూతళ్ల విష్ణువర్ధన్ రావు అడ్డుకుంటున్నాడని.. దాంతో గత నాలుగు సంవత్సరాలుగా తమ పొలం బీడుగా ఉంచుకోవాల్సి వస్తుందని.. దయ చేసి అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. నెల్లూరుకు చెందిన సవేంద్ర బాబు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తాము మెగా(మెయిల్) కంపెనీ తరఫున సబ్ కాంట్రాక్ట్ చేశామని.. దానికి సంబందించిన బిల్లు రూ. 19,3,7000 ఆరు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని దాంతో అప్పుల పాలై ఇంటి పోషణ కూడా కష్టంగా మారిందని.. దయ చేసి తనకు కంపెనీ నుండి డబ్బులు వచ్చేలా సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. విజయనగరం జిల్లా డెంకాడ మండలానికి చెందిన ఆదినారాయణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన పేరుమీద ఉన్న పొలాన్ని పైడమ్మ అనే మహిళ పేరుపైకి మార్చారని.. దాన్ని ఆమె అమ్మి అక్రమ రిజిస్ట్రేష్ చేశారని.. దాన్ని రద్దు చేసి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన పి. లక్ష్మీదేవమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు చెందిన భూమిని మరోకరు ఆక్రమించుకొని నాగిరెడ్డి అనే వ్యక్తికి అక్రమంగా అమ్మారని.. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణపై ఏపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు

**అమరావతి, :** ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌ను ఏపీ గెజిట్‌లో పబ్లిష్ చేయాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం జీవో ఎంఎస్ నెంబర్ 7ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.





విజయానంద్ విడుదల చేశారు. గ్రూప్-1లో 12 కులాలకు 1 శాతం, గ్రూప్-2లో 18 కులాలకు 6.5 శాతం,గ్రూప్-3లో 29 కులాలకు 7.5 శాతం చొప్పున రిజర్వేషన్ అమలుకు గురువారం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది.దీంతో న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది.ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ఆయనకు మంద కృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి సైతం మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఏప్రిల్ 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఈ ప్రక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోద ముద్ర వేసిన సంగతి తెలిసిందే.

## సంపాదకీయం

# 'మధ్యాహ్న భోజనం' ఆకలి తీర్చేలా వుండాలి

రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పేద విద్యార్థులకు ఉచితంగా డొక్కా సీతమ్మ పేరు మీద మధ్యాహ్న భోజనం అందించాలనేది ప్రభుత్వ సంకల్పం. తద్వారా హాజరు శాతం పెంచడం, డ్రాపౌట్ రేటు తగ్గించడం, విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపరచడం, సామాజిక సమానత్వం అంశాలను ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో ప్రభుత్వ పాఠశాలలకే పరిమితమైన ఈ పథకాన్ని ఇంటర్మీడియట్ స్థాయికి విస్తరించడం ద్వారా, పేదరికం వల్ల చదువు మానేసే విద్యార్థుల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది జనవరిలో ఏపీ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.29.39 కోట్లు, వచ్చే ఏడాదికి రూ.85.84 కోట్ల బడ్జెట్‌ని కేటా యించింది. అయితే ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలు ఆచరణలో ఎంతవరకు నెరవేరుతున్నాయో తెలుసు కోవడానికి పీపుల్స్ పల్స్ రీసర్చ్ సంస్థ చేసిన అధ్యయనంలో ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలోని 48 కాలేజీల్లో 1200 శాంపిల్స్‌తో సర్వే నిర్వహించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 15 నుంచి మార్చి 7 వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, వంట సిబ్బంది, తల్లిదండ్రులతో తగిన నిష్పత్తిలో చర్చించి సమగ్ర నివేదిక తయారు చేసింది. సర్వే ప్రకారం మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టిన తర్వాత హాజరు 15 శాతం పెరిగినట్లు తేలింది. ”మా అమ్మాయి ఇంట్లో తినకపోయినా కాలేజీలో తింటుందని నమ్మకం” అని శ్రీకాకుళంలో ఓ తల్లి చెప్పింది. కానీ, ఆమె నమ్మకానికి తగ్గట్టుగా కాలేజీలో భోజనం ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ఈ పథకానికి మొదటి పెద్ద సమస్య నిధుల కొరత! ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఒక్కో విద్యార్థి భోజనానికి కేటాయించిన రూ.14.50 ధర దేనికీ సరిపోదు. మార్కెట్లో ప్రస్తుత ధరలు చూస్తే, కూరగాయలు కిలో రూ.40–50, నూనె లీటర్ రూ.130, గ్యాస్ సిలిండర్ రూ.1000 వరకు ఉన్నాయి. ఈ ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే, ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌తో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం సాధ్యమేనా? అందుకే, కూరలు నీళ్లలా, అన్నం మెత్తగా ఉంటోంది. ఈ నేపథ్యంలో 61.2 శాతం మంది విద్యార్థులు ఇక్కడ తింటున్నామని, 32.5 శాతం మంది అప్పుడప్పుడు తింటామని, 1.3 శాతం మంది అసలు తినడం లేదని చెప్పారు. ”అన్నం చూస్తే ఆకలి పోతోంది, గుడ్డు తప్ప ఏదీ తినలేను” అని కడపలో రమేష్ అనే విద్యార్థి అన్నాడు. అంటే పరిస్థితి ఎలా ఉందో అంచనాకు రావొచ్చు. ”ఈ డబ్బుతో కూరలు కొనడమే కష్టం, రుచిగా వండడం ఎలా?” అని వంట సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. పైగా వంట సిబ్బందికి నెలకు కేవలం రూ.3000 జీతం, అది కూడా ఆరు నెలల బకాయిలు చెల్లించలేదు. గ్యాస్ సిలండర్‌కి కూడా ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని, అప్పులు తెచ్చి వండుతున్నామని చెప్తున్నారు. కాబట్టి, పిండి కొద్దీ రొట్టె అన్న సామెతలాగా పథకానికి తగిన నిధులు కేటాయించకుండా ఆశించిన లక్ష్యాలు చేరుకోవడం సాధ్యం కాదనేది స్పష్టం. రెండో సమస్య జీవో 40లో స్పష్టత లేకపోవడం. సమీప పాఠశాలల్లో వండి కాలేజీలకు తెస్తున్న ఆహారానికి రవాణా ఖర్చులు, పోషకాహార పరిమాణం, తనిఖీ విధానాల గురించి ఈ జీవోలో స్పష్టమైన మార్గదర్శకాలు లేవు. దీంతో పాటు అక్షయ పాత్ర, ఇతర స్వచ్ఛంద సంస్థలు సెంట్రలైజ్డ్ కిచెన్ల నుంచి సరఫరా చేసే ఆహారం కాలేజీకి చేరేసరికి చల్లారిపోతోంది. ప్రతి రోజూ గుడ్డు, ఒకేరకమైన రుచి కలిగిన కూరలు వస్తుండటంతో 66.5 శాతం మంది విద్యార్థులు మెనూలో మార్పులు చేయాలని కోరుకుంటున్నారు. ఒకేరకమైన కూరలు చూస్తే విసుగు వస్తోందని, పండ్లు, రాగి జావ ఇస్తే బాగుంటుందని విద్యార్థులు కోరుతున్నారు. మెనూను కూడా సరిగ్గా పాటించడం లేదని విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఏకాభిప్రాయంగా చెప్పారు. ఈ గందరగోళం వల్ల విద్యార్థుల్లో అసంతృప్తి పెరుగుతోంది. 31.4 శాతం కాలేజీల్లో తాగునీరు సరిగా లేదు. 32 శాతం కాలేజీల్లో కూర్చొని తినడానికి సరైన స్థలం లేదు. చాలా చోట్ల నేలపైనే కూర్చుని తినాల్సి వస్తోంది. శుభ్రత, తాగునీరు లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పథకంలో మరో ప్రధాన సమస్య పర్యవేక్షణ లోపం. 79.8 శాతం మంది విద్యార్థులు తమ కాలేజీల్లో ఎలాంటి తనిఖీలు జరగడం లేదని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పథకం ప్రారంభించిన రోజు హడావిడి చేశారు తప్ప ఆ తర్వాత పట్టించుకోలేదని చెప్పారు. భోజనం విషయంలో తమ సమస్యలను చెప్పుకోవడానికి విద్యార్థులకు కనీసం ఫిర్యాదు చేసే వ్యవస్థ కూడా లేదు. ఈ పథకం విజయవంతం కావాలంటే ప్రభుత్వం మరింత చిత్తశుద్ధి చూపాలి. ఒక్కో విద్యార్థికి కనీసం రూ.30 కేటాయించి, సన్న బియ్యం, స్థానిక రుచులతో నాణ్యమైన భోజనం అందించాలి. మహిళా సంఘాల ద్వారా కాలేజీల్లోనే వంట వండించడం వల్ల ఆహారం వేడిగా, తాజాగా ఉంటుంది. తమిళనాడులో ఈ విధానం విజయవంతమైంది. ఆకస్మిక తనిఖీలు, టోల్‌ఫ్రీ నంబర్‌తో ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ, సోషల్ ఆడిట్లతో పర్యవేక్షణ బలోపేతం చేయాలి. రాష్ట్ర స్థాయి సలహా కమిటీ, కాలేజీ స్థాయి పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేసి, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఇందులో భాగస్వాములను చేయాలి. డైనింగ్ హాళ్లు, తాగునీరు సౌకర్యాల కోసం స్థానిక దాతలను, సంస్థలను ప్రోత్సహించాలి. కేరళలో స్థానిక సంస్థలు ఇలా సహకరిస్తున్నాయి. వంట సిబ్బందికి నెలకు రూ.10,000 జీతం, శిక్షణ, యూనిఫామ్, సకాలంలో బకాయిలు చెల్లించాలి. వారానికోసారి పోషకాహారం గురించి అవగాహన కల్పించాలి. మెనూలో పండ్లు, రాగి జావ, పప్పు రకాలు, పండ్లు జోడిరచి పోషక విలువలు పెంచాలి. ఇది విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు వారికి చదువుపై ఆసక్తిని పెంచుతుంది. ఈ పథకం డొక్కా సీతమ్మ పేరుప్రతిష్టలను పెంచేలా, పేద విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా నిలవాలి. పథకంలోని లోపాలను సరిదిద్దితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పడుతుంది.

# జీవపరిణామ సిద్ధాంతకర్త



డార్విన్ పేరును తలుచుకుంటే ఎవరికైనా వెనువెంటనే గుర్తుకు వచ్చేది పరిణామ సిద్ధాంతం. భూమిపై జీవజాలం ఏ విధంగా పరిణామక్రమం చెందినది అనే విషయముపై పరిశోధనలు చేసి, జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అయన. ప్రకృతిలో జీవజాతులు వేటికవే ఏక కాలంలో రూపొందినట్లు ఎంతో కాలం నుండి నమ్ముతూ వస్తున్న ప్రజానీకానికి – అదంతా వాస్తవం కాదని ఒక మాతృక నుంచి సకల జీవరాశులు క్రమానుగతంగా పరిణామం చెందుతూ ఏర్పడతాయని, ఈ చర్య అనంతంగా కొనసాగుతూ ఉంటుందని మొట్ట మొదటి సారిగా వివరించినవాడు చార్లెస్ డార్విన్ మాత్రమే. వానరుని నుంచి నరవానరుడు, నరవానరుని నుంచి నరుడు పరిణామ పరంగా ఉద్భవించాడని తెలిపి సంచలనం రేపిన ప్రకృతి శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. చార్లెస్ రాబర్ట్ డార్విన్ (ఫిబ్రవరి 12, 1809 – ఏప్రిల్ 19, 1882) ఇంగ్లాండుకు చెందిన ప్రకృతివాది. డార్విన్ 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లండులోని ష్రూస్‌బరీలో జన్మించాడు. వైద్యుడైన తండ్రి అన్ని సదుపాయాలూ సమకూర్చినా చదువులో రాణించలేదు. ఆయనను మంద బుద్ధిగా ఉపాధ్యాయులు భావించేవారు. ఆయన చిన్ననాటి నుండి కీటకాలను, ఖనిజాలను సేకరిస్తూ రసాయనిక శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ ఉండేవాడు. 16 యేండ్ల వయస్సులో వైద్య విద్యను చదవటం కోసం ఆయనను ఎడిన్ బర్గ్ విశ్వ విద్యాలయంలో చేర్పించారు. కాని మత్తు మందులు లేకుండా చేస్తున్న ఆపరేషన్లను చూచి, ఆ చిత్రహింసకు ఆయన కలత చెంది వైద్య విద్యపై మనసు పెట్టి చదవలేక పోయాడు. ఏదో ఒక డిగ్రీ సంపాదించాలనే తండ్రి కోరికపై కేంబ్రిడ్జ్‌లో తత్త్వశాస్త్ర అధ్య అధ్యయనంలో చేరినా అక్కడా అదే పరిస్థితి. అక్కడి ప్రొఫెసర్ ఓసారి అతడికి 'బీగల్' అనే ఓ నౌక కెప్టెన్ కు పరిచయం చేశాడు. వివిధ దేశాల్లో, దీవుల్లో ఉండే జీవుల పరిశీలనకు అవకాశం ఉంటుందనే ఆలోచనతో డార్విన్ తన తండ్రి వద్దంటున్నా వినకుండా ఆ ఓడ ఎక్కేశాడు. ఆ నౌకాయానంలో డార్విన్ అనేక ప్రాంతాల్లో మొక్కలు, రాళ్లు, శిలాజాలు, కీటకాలు, జంతువులను పరిశీలించి చాలా నమూనాలను సేకరించి ఇంటికి పంపుతూ వచ్చాడు. ఆ పరిశీలనల ఆధారంగానే జీవజాతుల పరిణామ క్రమంపై పుస్తకం రాశాడు. 150 సంవత్సరాల క్రితం రాసిన ఈ గ్రంథం ఇప్పటికీ ప్రామాణికంగా నిలిచి ఉంది. జీవుల్ని ఏదో అతీత శక్తి ఏకకాలంలో సృష్టించ.లేదని, అవి వివిధ దశల్లో స్వాభావిక ఎంపిక ద్వారా పరిణామం చెందాయని డార్విన్ సిద్ధాంతం చెబుతుంది. ఇది ఇప్పటి మైక్రో బయాలజీ, జెనిటిక్స్, మాలిక్యులర్ బయాలజీలను సంఘటిత పరచడంలోనూ, డీఎన్ఏ పరీక్షల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తోంది. చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం భూమి మీది జీవుల పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది. ఆధునిక జీవ శాస్త్రంలో "డార్వినిజం" చాలా మార్పు తెచ్చింది. మూఢ నమ్మకాలను విభేదించడంలో కూడా డార్వినిజం కీలక పాత్ర పోషించింది. మనిషి ఒక రకమైన కోతి జాతి నుంచి పరిణామం చెందుకుంటూ వచ్చాడని, మనిషిని దేవుడు సృష్ఠించలేదన్న సిద్దాంతాన్ని తెర మీదకు తెచ్చింది. ఇప్పుడు కూడా సృష్ఠివాదం పేరుతో డార్వినిజాన్ని వ్యతిరేకించే వాళ్ళు ఉన్నారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం మార్క్సిస్ట్ చారిత్రక భౌతికవాద రచనలకి కూడా ఊపిరి పోసింది. మలేషియా నుంచి రసెల్ వాలేస్ (1823- 1913) అనే వ్యక్తి పంపిన సిద్ధాంత వ్యాసం డార్విన్ వ్యాసం ఒకే విధంగా ఉన్నాయి. డార్విన్ 1844లో తన రచనను, వాలేస్ పంపిన వ్యాసాన్ని లియన్ సొసైటీ జర్నల్‌కు అందచేశాడు. 1858 జూలై 15న శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ఇరువురి వ్యాసాలు పరిశీలించారు. 1844లో డార్విన్ మొదలు పెట్టగా, వాలేస్ 1858లో రాశాడు. కనుక డార్విన్ ముందు రాసినట్టు నిర్ధారించారు. ప్రస్తుతం ప్రపంచంలో కనబడుతున్న రకరకాల ప్రాణులు మొదటి నుంచీ లేవనేది ఈ సిద్ధాంతం యొక్క ప్రధానమైన వాదన. కుక్కలూ, నక్కలూ, తోడేళ్ళూ ఒక జాతివనీ, పిల్లులూ, చిరత పులులూ, పెద్ద పులులూ, సింహాలూ మరొక జాతికి చెందినవనీ, గుర్రాలూ, గాడిదలూ, జీబ్రాలూ ఒకలాంటివే. గతంలో వీటికి తలొక "పూర్వీకుడూ" ఉండి ఉండాలి. ఇంకా వెనక్కెళితే ఈ "ఆదిమ" శునకానికీ, మార్జాలానికీ, అశ్వానికీ జన్మనిచ్చిన మరేదో మృగం ఉండి ఉంటుంది. ఇంకా ప్రాచీన యుగంలో ఈ క్షీరదాలకీ, తక్కిన చేపలూ, తాబేళ్ళూ, జలచరాలూ, పక్షులూ అన్నిటి ఆవిర్భావానికీ దారితీసిన ప్రాణి ఏదో ఉండే ఉంటుంది. వీటిలో కొన్ని శాకాహారులుగా, మరికొన్ని మాంసాహారులుగా రూపొందడానికి భౌతిక ప్రేరణలూ, పర్యావరణ పరిస్థితులే కారణాలు అయి ఉంటాయి. ఇన్నిరకాల ప్రాణులు "వాటంతట అవే" ఎలా ఉద్భవిస్తాయని వీరి వాదన సాగిపోతుంది. ఉదాహరణకు ఆఫ్రికాలో పుట్టుకొచ్చిన మానవ జాతి క్రమంగా ఉత్తర దిశగానూ, తక్కిన ప్రాంతాలకీ విస్తరించిందని శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. ఉష్ణోగ్రత దృష్ట్యా తొలి మానవులు నల్లని రంగులో ఉండి ఉంటారని అనుకోవచ్చు. ఉత్తరాన ఎండపొడ తక్కువగా పడే ప్రాంతాలకు వెళ్ళినవారి చర్మం తెల్లగా మారక తప్పలేదు. పూర్తిగా నల్లరంగులో ఉన్న ఒక మానవ సమూహం తెల్లగా మారి పోవడానికి 20 వేల సంవత్సరాలు సరిపోతాయని అంచనా. తక్కిన జంతువుల సంగతి ఎలా ఉన్నా, ఒక్క మనిషి జాతినే తీసుకుంటే, చర్మం రంగూ, ముఖ కవళికలూ అన్నీ మెల్ల మెల్లగా మారడానికి జీవపరిణామ ప్రక్రియలే కారణమని రుజువు అవుతోంది. సరిగ్గా ఆ సమయంలోనే ఆల్ఫ్రెడ్ రస్సెల్ వాలెస్ అనే మరో శాస్త్రవేత్త కూడా డార్విన్ చెప్పిన సిద్ధాంతాన్నే వెలువరించాడు. డార్విన్ కు ఉత్తరం కూడా రాసాడు. 1858 లో వీరిద్దరూ సంయుక్తంగా ఒక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. కూడా! 1859 లో ప్రపంచ ప్రసిద్ధి పొందిన "ది ఆరిజన్ ఆఫ్ స్పీసిస్ ఆఫ్ నేచురల్ సెలక్షన్" పుస్తకాన్ని చార్లెస్ డార్విన్ వెలువరించాడు. ఈ పుస్తకం విడుదలైన రోజునె అన్ని ప్రతులూ అమ్ముడు పోయి సరికొత్త రికార్డును సృష్టించింది.పరిణామ సిద్ధాంతం జీవజాతుల మధ్య సంఘర్షణ ఉంటుంది. సజాతి సంఘర్షణ, విజాతి సంఘర్షణ, ప్రకృతిలో సంఘర్షణ. ఈ సంఘర్షణలో నెగ్గినవే ప్రకృతి ఎన్నిక చేసిన సార్థకమ జీవులు. ఇవే మనుగడను సాగిస్తాయి. ఈ జీవులలోని వైవిధ్యాలే తరాలు మారుతూ పోగా కొత్త జాతుల ఉత్పన్నానికి మూలాధారాలు అవుతాయి. ఇది సంక్షిప్తంగా డార్విన్ పరిణామ వాదం. అయితే సృష్టి సిద్ధాంత వాదులు ఈయన వాదనను సమర్థించరు. అయితే బైబిల్ లో చెప్పినట్లు ఏడు రోజుల లోనే సమస్త సృష్టి, సకల జీవ జలాలు రూపొందించ బడినాయని చెబితే మాత్రం నమ్మడం కష్టం.చార్లెస్ డార్విన్ స్వంత దేశమైన బ్రిటన్ లో డార్వినిజం ఎన్నో ప్రశంశలు అందుకుంది. డార్వినిజం ప్రపంచంలో ఎంతో మంది భౌతిక శాస్త్రవేత్తలని, జీవ శాస్త్రవేత్తలని ప్రభావితం చేసి అధునిక భౌతిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎన్నో మలుపులు తిప్పింది. అయితే కొన్ని క్రైస్తవ, ఇస్లామిక్ దేశాలలో డార్వినిజం చాలా వివాదాస్పదమైంది. సృష్టి వాదాన్ని వ్యతిరేకించడం దైవ ద్రోహం అని మతవాదుల వాదన. కొన్ని ఇస్లామిక్ దేశాలలో ఈ సిద్ధాంతాన్ని నిషేదించారు. ఈ సిద్ధాంతం తప్పని, జీవ పరిణామక్రమం జరగలేదని వాదించే వారు కూడా ఉన్నారు. ఈయన 74 యేండ్ల వయస్సులో మృతి చెందాడు. సర్ ఐజాక్ న్యూటన్ సమాధి దగ్గరే ఆయన కూడా సమాధి చేయ బడింది. డార్విన్ లేకపోయినా ఆయన ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతం ఎప్పటికీ నిలిచే ఉంటుంది.

# నిధుల కొరతతో నీరసిస్తున్న వర్సిటీలు



దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువత. అలాంటి యువత ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, ఉన్నత భావాలు కలిగినటువంటి వ్యక్తులుగా తీర్చిదిద్దేది విశ్వవిద్యాలయా లలోనే. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు అంటే భారతదేశంలో నలంద, తక్షశిల గుర్తుకొచ్చేవి. ప్రపంచంలోనే అంత పేరు ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు అవి. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం దేశంలోని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయి. దానికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యా లయాల అభివృద్ధికి సరియైన నిధులను కేటాయించడం లేదనేది వాస్తవం. ప్రస్తుతం ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు వివిధ రకాల విద్యార్థులు, వారి భావజాలలకు, సంఘర్షణ లకు, రాజకీయాలకు కేంద్ర బిందువులుగా మారాయి. ఎక్కడ చూసినా ఖాళీ తరగతి గదులు, అనేక సమస్యలతో సతమతమవుతున్నటువంటి వసతి గృహాలు, పరికరాలు లేని పరిశోధన కేంద్రాలు దర్శనమిస్తాయి. నిత్యం ఘర్షణలతో అట్టుడుకుపోతున్నటు వంటి విశ్వవిద్యాలయాలు కనిపిస్తాయి. దేశంలోని దాదాపుగా అన్ని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి అందనంత దూరంలో ఉన్నాయి. బోధనలోను, పరిశోధన లోను ప్రత్యేకతను కలిగినటువంటి విశ్వవిద్యాలయాలు పూర్వవైభవాన్ని, ప్రతిష్ఠను రోజురోజుకు కోల్పోతున్నాయి. కేంద్రం ప్రకటించిన నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) 2024 ర్యాంకింగ్‌లో మన రాష్ట్రం నుండి ఏ ఒక్క విశ్వవిద్యాలయానికి కూడా మంచి ర్యాంకు లేదు. మొదటి 100 ర్యాంకులలో తమిళనాడుకు చెందినవి 15 ఉండగా, కర్ణాటక నుండి 11, ఆంధ్రప్రదేశ్ నుండి 5, కేరళ నుండి 4 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి. తెలంగాణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం చోటు దక్కించుకున్నప్పటికీ ర్యాంకుల విషయంలో గతంలో కంటే కూడా ర్యాంక్ పడిపోయింది. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 36వ ర్యాంకు ఉండగా, ప్రస్తుతం 43కి పడిపోయింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 2024లో ప్రకటించిన ర్యాంకులలో మొదటి ర్యాంకులో ఉండగా, న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ రెండవ స్థానంలో ఉండగా, యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ 17వ స్థానంలో ఉంది. ర్యాంక్‌ల విషయంలో ఈ విధంగా ఉంటే విశ్వవిద్యాలయాల అభివృద్ధి విషయంలో అరకొరా నిధులతో నాణ్యమైనటువంటి విద్యా పరిశోధనలు సాధ్యం కావనేటువంటి విషయం ప్రస్ఫుటమైంది. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో విశ్వవిద్యాలయాలకు మొండి చేయి చూపిస్తూ, వర్సిటీలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేటువంటి ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్శిటీ మినహా, రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల కలిపి 2024 2025 బడ్జెట్‌లో కనీసం రూ. 1000 కోట్లు కూడా కేటాయించకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు. వారు కేటాయించినటువంటి బడ్జెట్ విశ్వవిద్యాలయాల్లో పనిచేసేటువంటి ప్రొఫెసర్లు, ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవడం లేవని విమర్శలు ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతులు, హాస్టల్ భవనాలు సరిపోనులేకపోవడం, ఉన్నవాటికి పదేపదే రిపేర్లు రావడం, వాటికి రిపేరు చేయించేందుకు, అభివృద్ధి పనులకు నిధులు లేకపోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో అభివృద్ధి ఆశించినంత జరగడం లేదు. నిధులు లేని కారణంగా కొత్త కోర్సులు, కొత్త ప్రయోగశాలలు, కొత్త పరిశోధనలు ఆగిపోయాయి. ప్రతి విశ్వవిద్యాలయం అభివృద్ధికి సుమారు రూ. 300 కోట్ల నుంచి రూ. 600 కోట్లు నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నప్ప టికీ ప్రభుత్వాలు అరకొరగా మాత్రమే నిధులను కేటాయిం చడం వల్ల విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠ మసకబారుతున్నది. ఈ విధంగా అరకొరా నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. తద్వారా ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాలకు ప్రకటించేటువంటి ర్యాంకుల్లో విశ్వవిద్యాలయాల ర్యాంకులు దిగజారిపో తున్నాయి. ఉదాహరణకు వందేళ్ళ చరిత్ర కలిగి ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపులో వెనుకబడింది. నిధుల కొరత ఒక సమస్య అయితే విశ్వవిద్యాలయాలలో వివిధ దశల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు సుమారు 5 వేలకు పైగానే ఉన్నాయి. రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక కాంట్రాక్టు, పార్ట్ టైం ఫ్యాకల్టీతో బోధనను కొనసాగిస్తున్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు లేవు. ప్రస్తుతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కావడంతో అవి కూడా తగ్గిపోయాయి. దీని ద్వారా కూడా విశ్వవిద్యాల యాలకు వచ్చేటువంటి ఆదాయానికి గండిపడింది. ఒకవైపు అనువైన ఫీజులు అంటూనే మరొకవైపు నచ్చిన రీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి. కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం. కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇది కూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి. రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి. అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్ అందజేయడమే కాకుండా నూతన పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. ఈ విధంగా విద్యా ప్రమాణాలు పెంచినట్లయితే విద్యార్థులు వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరగలుగుతారు. అప్పుడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆ దిశగా తగిన నిధులు సౌకర్యాలు పరిశోధన అవకాశాలు అందజేయడంతో పాటు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలపైన నియంత్రణకు కఠినమైనటువంటి నిబంధనలు అమలు చేయాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలు మెరుగుపడతాయి.

# దేశానికే క్రీడా రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందుతుంది

- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- మూలపాడు క్రికెట్ స్టేడియంలో మీడియా ప్రతినిధులకు క్రికెట్ టోర్నమెంట్
- అమరావతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం
- టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించిన ఎంపి కేశినేని, శాప్ చైర్మన్ రవినాయుడు
- త్వరలో రాష్ట్రానికి ఐపీఎల్ టీమ్ ఏర్పాటు చేసేందుకు కృషి
- రాబోయే క్రిస్మస్ సంక్రాంతి సెలవుల్లో గ్రామాల్లో క్రీడా పోటీలు
- ఏసీఏ తరుపున ప్రణాళిక బద్ధంగా 175 నియోజకవర్గాల్లో గ్రౌండ్స్ ఏర్పాటు



**ఇబ్రహీంపట్నం :** రాబోయే కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ క్రీడాంధ్రప్రదేశ్ కావటంతో పాటు రాజధాని అమరావతి ప్రాంతం దేశానికే క్రీడా రాజధాని ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడు గ్రామంలోని ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగే అమరావతి జర్నలిస్ట్ క్రికెట్ లీగ్ పోటీలను శుక్రవారం ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ , శాప్ చైర్మన్ రవినాయుడు ప్రారంభించారు. వార్తా సేకరణలో నిరంతరం తలమునకలై వుండే పాత్రికేయులందరూ కలిసి ఆడుతున్న ఈ అమరావతి జర్నలిస్ట్ క్రికెట్ లీగ్ పోటీల్లో పది క్రికెట్ టీమ్ లు తలపడనున్నాయి. కేశినేని ఫౌండేషన్ ,ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, శాప్ సహకారంతో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది. ముందుగా ఎంపి కేశినేని శివనాథ్, శాప్ చైర్మన్ రవినాయుడు ఈ టోర్నమెంట్ లో తలపడనున్న పది జట్లుకు అభినందనలు తెలిపారు. అనంతరం బెజవాడ మీడియా-సెక్రటేరియట్ ఐఅండ్ పిఆర్ జట్లకు మధ్య జరిగే మ్యాచ్ కి టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. అలాగే సరదా కాసేపు ఎంపి కేశినేని శివనాథ్ క్రికెట్ ఆడారు. ఐపీఎల్ ప్రారంభమై 17సంవత్సరాలు అయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో తన సొంత నిధులతో గవర్నమెంట్ పాఠశాలల్లోనే కాకుండా, గ్రామ, వార్డ్ స్థాయిల్లో కూడా క్రికెట్ జట్లు తయారు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రణాళిక బద్ధంగా గ్రౌండ్స్ వుండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో ,గ్రామాల్లో క్రికెట్ తోపాటు అన్ని క్రీడలు అభివృద్ధి చేయాలనేది మంత్రి నారా లోకేష్ కోరిక..అందుకు తగ్గట్లుగా రాబోయే క్రిస్మస్, సంక్రాంతి సెలవుల్లో జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. అలాగే నేషనల్ గేమ్స్ జరిగేందుకు రాష్ట్రంలో కావాల్సిన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆ మౌలిక సదుపాయాల ఏర్పాటు జరిగా ఎపికి ఐపీఎల్ టీమ్ కూడా ఏర్పాటు కానుందని స్పష్టం చేశారు. మూలపాడు ప్రాంతంలోనే స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్శిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నెలకొల్పేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నారని వెల్లడించారు. మంత్రి లోకేష్ చొరవతో అత్యుత్తమ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం అభివృద్ధి కి ఐసీసీ చైర్మన్ జైషా హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ వార్తల సేకరణలో నిత్యం శ్రమిస్తున్న జర్నలిస్టులకు ఈ క్రికెట్ మ్యాచులు ఆటవిడుపుగా వుంటాయన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో జర్నలిస్టుల మధ్య ఈ క్రికెట్ టోర్నమెంట్ జరగటం చాలా సంతోషంగా వుందన్నారు. క్రీడల ప్రచారానికి ప్రాతికేయుల సహకారం అవసరమన్నారు. రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు చంద్రబాబు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. విజయవాడ - అమరావతి కేంద్రంగా అత్యున్నత మౌలిక సదుపాయాలు ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు అన్ని గ్రామాల్లో క్రీడల అభివృద్ధి పై శాప్ దృష్టి సారించిందన్నారు. అలాగే వేసవి సెలవుల సందర్భంగా 5లక్షల మంది పిల్లలకు వేసవి శిక్షణ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, టిడిపి మూలపాడు గ్రామ అధ్యక్షుడు కాకి నాగరాజు, ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజా, రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి గరికపాటి శివ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వసూళ్లు ఆకాశంలో వసతులు పాతాళంలో..



**పాతపట్నం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి న్యూస్.** మేజర్ పంచాయతీకి అనేక విధాలుగా ఆదాయం వస్తున్నా అందుకు తగినట్లుగా ప్రజలకు వసతులు కల్పించడం లేదు అని అందుకు కనిపిస్తున్న అనేక ఈ సమస్యలే ఒక ఉదాహరణ గా భావించవచ్చును అని మరి ఆ ప్రజాధనం ప్రయాణ మెటు అని పంచాయతీ కేంద్రంలో అనేక విధులు పరిశీలించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాజ సేవకుడు బి నారాయణమూర్తి ప్రశ్నించారు పాతపట్నం మేజర్ పంచాయతీ కేంద్రం మరియు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైనటువంటి ఈ పంచాయతీకి వ్యాపారస్తుల నుండి ప్రజల నుండి అనేక విధాలుగా పన్నుల రూపంలో ను మరియు ప్రభుత్వాల నుండి అనేక విధాలుగా నిధులు వస్తున్నప్పటికీ కూడా అదే స్థాయిలో పంచాయితీ అధికారులు ప్రజలకు వసతులు కల్పించడం లేదు అని అన్నారు పంచాయతీ కేంద్రంలో అనేక వీధులలో ఉన్న మురికి నీరు కాలువలు చెత్త మరియు వ్యర్థాలతో నిండిపోయి ఉండటం వలన మురికి నీరు రోడ్లపైకి వచ్చి నిలువ ఉండడం వలన భయంకరమైన దుర్వాసనతో పాటు దోమలు కూడా పెరిగిపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు,అనారోగ్యాలకు గుర్తున్నారని ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కనీసం మురికి నీరు కాలువల్లో ఉన్న చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ లాంటివి వెయ్యమని కోరిన కనీసం వారు పట్టించుకోవడంలేదని అసహనం వ్యక్తం చేస్తూ అది వారి బాధ్యతరాహిత్యానికి ఒక నిదర్శనముగా భావించవచ్చున్నారు జల జీవన మిషన్ పథకము ద్వారా ఇంటింటికి త్రాగునీరు ఇవ్వాలని పైపులు వేయడం వలన పాడైపోయిన రోడ్లను ఇంత కాలం అవుతున్న కనీసం మరమ్మత్తులు కూడా చేపట్టకపోవడం వలన ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పాలవుతున్నారు, ఆ రోడ్లను వీలైనంత తొందరగా మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు అత్యధిక జన,వాహన సంచారము కలిగిన జాతీయ రహదారిపై అనేక రకాలైన మూగజీవులు సంచరిస్తూ ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ వ్యవహారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు కొన్ని వీధులలో నిర్విరామముగా విద్యుత్తు దీపాలు వెలుగుతున్నవి, ఆ దీపాలు అలా వెలుగుతూ ఉండడం వలన వీధి లైట్లు తొందరగా పాడైపోయి విద్యుత్తు అధిక వినియోగం వలన ప్రజల పైన పంచాయతీ పైన అధిక భారం పడే పరిస్థితులు ఉన్నందున దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాజసేవకుడు బి.నారాయణమూర్తి అన్నారు..

# టిటిడి గోమరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం,

**మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేస్తున్నారు.**
**టీటీడీ ప్రశాంతతకు భంగం కలిగించేందుకు రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారు..**
**గోశాలలో 100 ఆవులు చనిపోయాయి అంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం.. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..**





**పాతపట్నం :** తిరుమల తిరుపతి దేవస్థానంలో గోమరణాల పై భూమన కరుణాకరరెడ్డి చేస్తున్న అసత్య ప్రచారాలపై పాతపట్నం శాసనసభ్యులు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మామిడి గోవిందరావు మాట్లాడుతూ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీ పై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.'అదో నల్లరాయి..దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ' గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారు.అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు.గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ నేడు కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం.గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయి. ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుంది.కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారు.జనన, మరణాల రిజిష్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిస్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కోవిడ్ సమయంలో స్వామి వారి ప్రసాదాలను కూడా దారిమళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర కరుణాకరరెడ్డిది కాదా అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశ్నించారు..

## డీసీసీ జిల్లా జనరల్ సెక్రటరీగా అచ్యుతరాజు



**బద్వేల్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యర్రగుడి అచ్యుతరాజు కు నియామక పత్రం అందజేసిన కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి గారు. అనంతరం అచ్యుత రాజు మాట్లాడుతూ కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతములో భాగంగా ఆంధ్రప్రదేశ్ పిసిసి చీఫ్ షర్మిల రెడ్డి గారు నాకు ఈ పదవి కేటాయించడం జరిగిందన్నారు. గతంలో బద్వేల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గా 8 సంవత్సరాలు పనిచేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. నాకు ఈ పదవి రావడానికి ప్రధాన కారణం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎండి విజయ జ్యోతి మరియు మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రస్తుత ఏపీ మీడియా చైర్మెన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి గారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అగ్ని ప్రమాదాలపై పెట్రోల్ బంక్ సిబ్బందికి అవగాహన





**బద్వేల్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)** అగ్నిమాపక శాఖ వారోత్సవాలు సందర్భంగా ఐదవ రోజు కేంద్రాధికారి, యస్. నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణం లోని ఎస్సార్ పెట్రోల్ బంక్ నందు జరిగే ఆయిల్ ఫైర్స్ మరియు వాహనాలలో జరిగే అగ్ని ప్రమాదాల గురించి వాటి వల్ల కలిగే ఆస్తి మరియు ప్రాణ నష్టం గురించి కేంద్రాఅధికారి వారు, %వంయిఖతీ% పెట్రోల్ బంక్ నందు పనిచేయుచున్న సిబ్బందికి మరియు యజమాన్యం వారికి అవగాహన కల్పించడమైనది పెట్రోల్ బంకుల యందు వాహనదారులు సెల్ మాట్లాడుతూ పెట్రోల్ వాహనం లకు నింపుకునేటప్పుడు అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని అవి జరిగినప్పుడు సిబ్బంది ఎలా ఎదుర్కోవాలని దానిపై డేమో చేసి చూపించారు. మరియు భాషా గ్యాస్ గోడౌన్ నందు వారి సిబ్బందికి చుట్టుపక్కల ప్రజలకు అగ్నిప్రమాదాలు ఎలా జరుగుతాయి నియంత్రణకు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలని వాటి గురించి డెమో ద్వారా అవగాహన కల్పించి, కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ మేనేజర్ సుబ్బారావు మరియు భాష గ్యాస్ మేనేజర్ భాషా. అగ్నిమాపక సిబ్బంది పి ఓబుళపతి, కే సుహాన్ భాష,బి శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, జే శ్రీనివాసులు, పి బాలకృష్ణ పాల్గొన్నారు.


## ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి. వ్య.కా.సం. డిమాండ్.




**పోడూరు /పెనుగొండ, ఏప్రిల్ 18,ప్రజాజ్యోతి న్యూస్ :** మార్చి నెల నుండి చెల్లంచాల్సిన వ్యవసాయ కార్మికుల ఉపాధి పని వేతనాలు తక్షణం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పెనుగొండ మండల కార్యదర్శి షేక్ పాదుషా డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం మునమర్రు గ్రామం పని ప్రదేశంలో కార్మికులను శుక్రవారం కలిసిన ఆయన మాట్లాడుతూ చేతులు కాళ్లల్లో గాజు పెంకులు గుచ్చుకొని బాధపడుతున్న కార్మికులకు ప్రథమ చికిత్స బాక్స్ అందుబాటులో ఉంచాలని, వైద్యం ప్రభుత్వమే చేయించాలని కోరారు. త్రాగునీరు, నీడ కొరకు తాత్కాలిక ఆశ్రయం (టెంట్) ఏర్పాటుచేయాలని, 2025 మార్చి నెల నుండి ఇవ్వాల్సిన బకాయి వేతనాలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 22న మంగళవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ను కార్మికులతో కలిసి జరిగే ముట్టడి కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కార్యదర్శి కౌరు జగన్నాథం, సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

## కళ్యాణ కట్టలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు





**ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుమల శ్రీవారికి భక్తులు తలనీలాలు సమర్పించే కళ్యాణ కట్ట, నందకం మినీ కళ్యాణ కట్టల్లో శుక్రవారం సాయంత్రం టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భక్తుల తలనీలాల సమర్పణను క్షేత్రస్థాయిలో పరిశీలించి క్షురకుల ప్రవర్తనపై అభిప్రాయాలను భక్తుల నుండి తెలుసుకున్నారు. ఒక ప్రాంతంలోని కళ్యాణకట్టలో రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు రద్దీ తక్కువగా ఉండే కళ్యాణకట్టకు భక్తులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కళ్యాణకట్టను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా సేవాభావంతో విధులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శాంతా రామ్, నరేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్రీస్తు సంఘం తాళ్లపూడి వారి ఆదర్యం లో చలి వేంద్రం ఏర్పాటు

**తాళ్లపూడి మండలం, ఏప్రిల్18, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి బాబు జగజ్జివాన్ రామ్ విగ్రహం దగ్గర క్రీస్తు సంఘం వారిచే వేసవి దృష్ట్యా పి డి సుందరావు ఆదేశాల మేరకు సుమారు 10సంవత్సరాల నుండి చలి వేంద్రం నిర్వహించడం జరుగుతుందని ప్రతి సంవత్సరం గుడ్ ఫ్రై డే రోజున మొదలు పెట్టడంజరుగుతుందని జె బి ఆర్ సి క్రీస్తు సంఘ కాపరి పి రాజేష్ కుమార్ తెలిపారు ఆయన మాట్లాడుతూ మానవులకు శాంతి సందేశమిచ్చిన క్రీస్తు శిలువనెక్కిన రోజు గుడ్ ఫ్రైడే.. ప్రేమ, క్షమాగుణం, సామరస్యంతో జీవించాలన్న క్రీస్తు బోధనలను ఈరోజు మననం చేసుకుందాంఅని తెలియజేసారు ముఖ్య అతిధిగా తాళ్లపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు నామన పరమేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు సంఘసభ్యులను ఉద్దేశించి బాటసారులకు దాహర్తి తీర్చడం ఎంతో పుణ్యమని ఇలాంటి మంచి పనులు ఇంకా ఎన్నో చేయాలని ఇలాంటి కార్యక్రమాలకు నావంతు సహకారం అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమానికి సంఘ సభ్యులు ముకుంద సుధాకర్ విజయ్ బాలకృష్ణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# అక్రమ రవాణ నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక వాహన తనిఖీలు.

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ముందుగా గుర్తించిన 61 ప్రాంతాల్లో వాహన తనిఖీలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది. వాహన తనిఖీలను స్వయంగా పర్యవేక్షించిన విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ మరియు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్. రాత్రి 9 నుండి 11 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 4437 వాహనాలను తనిఖీ చేసిన పోలీసు బృందాలు. తనిఖీల్లో రికార్డ్సు లేని 51 వాహనాలు సీజ్, 100 డిడి కేసులు, 2 ఓ.డి. కేసులు నమోదు చేసిన పోలీసు అధికారులు రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్ గారి ఆదేశాలతో ఏప్రిల్ 17 రాత్రి 9 నుండి 11 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ముందుగా గుర్తించిన 61 ప్రాంతాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. అంతేకాకుండా, వాహన తనిఖీలు చేపడుతున్న వివిధ ప్రాంతాలను విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్వయంగా సందర్శించి, తనిఖీలు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. అక్రమ రవాణలు, నేరాల నియంత్రణే లక్ష్యంగా ఏప్రిల్ 17న రాత్రి 9 నుండి 11 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా వాహన తనిఖీలు చేపట్టాలని రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్ గారి ఆదేశించడంతో జిల్లాలో 61 ప్రాంతాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టామన్నారు. ఈ వాహన తనిఖీల్లో ముగ్గురు డిఎస్పీలు, 14 మంది సిఐలు, 44మంది ఎస్ఐలు, 276మంది పోలీసు సిబ్బంది పాల్గొని, వారికి నిర్ధేశించిన ప్రాంతాల్లో వాహన తనిఖీలు చేపట్టా రన్నారు. ఈ వాహన తనిఖీలను ఎస్ఐలు, సిఐలు, డిఎస్పీలు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో నిర్వహించి, 4437 వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసామన్నారు. ఈ తనిఖీల్లో వాహన రికార్డులు సక్రమంగాలేని 51 వాహనాలను సీజ్ చేసామన్నారు. అదే విధంగా విజయనగరం వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న 20కిలోల వెండి వస్తువులను గుర్తించామన్నారు. ఆకస్మిక తనిఖీల్లో ఒక ఇసుక లారీ, 8 ఫుల్ మద్యం బాటిళ్ళును సీజ్ చేసి, కేసులు నమోదు చేసామన్నారు. మద్యం సేవిస్తూ వాహనాలు నడిపిన వారిపై 100 డిడి కేసులు నమోదు చేసామని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 2 ఓ.డి.కేసులు నమోదు చేసామని, ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన ఇద్దరు వాహనదారులపై ఎం.వి.కేసులు నమోదు చేసి, రూ.2,070/-ల చలానాలుగా విధించామని జిల్లా ఎస్పీ తెలిపారు. సీజ్ చేసిన వాహనాలు, వెండి వస్తువుల పత్రాలు పరిశీలించి, తదుపరి చర్యలు చేపట్టనున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు పట్టణంలోని కలెక్టరాఫీసు జంక్షను వద్ద, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి బొబ్బిలి పట్టణంలోని రైల్వే స్టేషను జంక్షను వద్ద, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు చీపురుపల్లి మూడు రోడ్ల జంక్షను వద్ద తనిఖీలు చేపట్టగా 14మంది సిఐలు, 44మంది ఎస్ఐలు తమ స్టేషను పరిధిలోని నిర్ధేశించిన ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ తనిఖీలు జరుగుతున్న రాజాపులోవ, భోగాపురం, నాతవలస ప్రాంతాలను విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ఆకస్మికంగా సందర్శించి, వాహన తనిఖీలను పర్యవేక్షించారు. అదే విధంగా జిల్లాలో వాహన తనిఖీలు జరుగుతున్న పలు ప్రాంతాను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్వయంగా సందర్శించి, వాహన తనిఖీలు జరుగుతున్న తీరును పర్యవేక్షించి, అధికారులు, సిబ్బందికి భద్రతాపరమైన పలు సూచనలు చేసారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పట్టణంలోని ఆర్టీసి కాంప్లెక్సు, ఐస్ ఫ్యాక్టరీ జంక్షను, కోట జంక్షను, కొత్తపేట, దాసన్నపేట విద్యుత్ భవన్, జమ్ము, గంట స్థంభం, సి.ఎం.ఆర్.జంక్షను, రైల్వే స్టేషను, కలెక్టరేట్ జంక్షను, జె.ఎన్.టి.యు. జంక్షను ప్రాంతాలను సందర్శించి, వాహన తనిఖీల తీరును పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్బీ సిఐల ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న**

**బద్వేల్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పట్టణంలో సెంచురి ప్లైవుడ్ పరిశ్రమలో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రక్రియ చేపట్టాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తెలిపారు.పిపి కుంట వద్ద వున్న సెంచురీ ప్లైవుడ్ పరిశ్రమను డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువత చాలామంది వున్నారని,ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధి పరిశ్రమలు లేక వలసల బాట పడుతున్నారని అన్నారు. పరిశ్రమలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రభుత్వ నిభందనలు సైతం పరిశ్రమ యాజమాన్యం బేఖాతరు చేస్తున్నారని అన్నారు. ఉపాధి పరిశ్రమలు స్థానికంగా వస్తే స్థానికంగా నివాసం ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆశించిన నివాసం వుంటున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడంలో పరిశ్రమ నిర్వాహకులు ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక పరిశ్రమలో స్థానిక యువతకు అవకాలు ఇచ్చే విధంగా చూడాలని %ణ్ఖీ×% గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్ ,మహిళా జిల్లా కన్వీనర్ సి గురుదేవి, పట్టణ నాయకులు యువరాజ్ ,నరసింహ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మానవాళికి శాంతి సందేశం క్రీస్తు చరితం.....

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలంలోని అన్ని ప్రాంతాల్లో శుక్రవారం క్రైస్తవులు గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రార్థన మందిరలలో నిర్వహించారు.యేసుక్రీస్తు మనుష్యుల పాపం నిమిత్తము ప్రాణత్యాగం చేసిన రోజు కావడంతో క్రైస్తవులు చర్చిల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన కల్వరి శిలువపై ప్రాణం అర్పించారని పాస్టర్లు సుధాకర్ మరియు సువర్ణరావు బోధించారు.క్రీస్తు శిలువపై మాట్లాడిన ఏడు మాటలు వివరించారు.క్రీస్తు జీవితం,క్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శనీయమన్నారు.



## ఆర్టీసీ ఎక్స్ప్రెస్ రిక్వెస్ట్ బస్సు స్టాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

ఎన్నో ఏళ్లగా ఎదురు చూస్తున్న పలు గ్రామాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఎమ్మెల్యే..






**పాతపట్నం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజవర్గం ఎల్.ఎన్.పేట మండలం తురక పేట జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన ఎక్స్ ప్రెస్ రిక్వెస్ట్ స్టాప్ ను ప్రారంభించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## భారత్ పెట్రోల్ యస్.వి.ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ..

నాణ్యమైన పెట్రోల్ డీజిల్ను అందించండి..

వాహనదారులు సద్వినియోగం చేసుకోండి అన్న శాసనసభ్యులు..



**పాతపట్నం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి న్యూస్ :** ఎల్.యన్.పేట మండలం లో గల చింతలబడవంజ గ్రామం అలికాం-బత్తిలి ప్రధాన రహదారి పక్కన భారత్ ఆయిల్ వారి యస్.వి.ఆర్ ఫీలింగ్ స్టేషన్ ను శుక్రవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా పెట్రోల్ బంక్ యాజమాన్యం ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి రిబ్బన్ కటింగ్ చేసి యస్.వి.ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించారు.అనంతరం వాహనదారులకు పెట్రోల్, డీజిల్ ను పంపింగ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన పెట్రోల్ డీజిల్ ను వాహనదారులకు అందించాలన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ పెట్రోల్ బంక్ ను వాహనదారుల సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.యస.వి.ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ యాజమాన్యం మండల నాయకులు గ్రామ నాయకులు బంధుమిత్రులు తదితరులు ఉన్నారు..

## భారత్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు.



**పాతపట్నం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం నియోజకవర్గం లక్ష్మీనరస్ పేట మండలం లో నూతనంగా భారత్ పెట్రోల్ బంక్ ను ఈనాడు విలేకర్ రమణ ప్రారంభించారు.వారి ఆహ్వానం మేరకు హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు బంకు ఓనర్ రమణను అభినందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి వాన సోమేశ్వరరావు, బిజెవైఎం ఉపాధ్యక్షులు ధన్నాన మదన్, కార్యకర్తలు పాల్గున్నారు..

## నాకాబంధిలో భాగంగా వాహనాల తనిఖీ





**తూర్పుగోదావరి జిల్లా , తాళ్లపూడి మండలం,ఏప్రిల్18 ప్రజాజ్యోతి న్యూస్** తూర్పు గోదావరిజిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలం ప్రక్కిలంక ఆంజనేయస్వామి గుడి దగ్గర గల కూడలిలో గురువారం అర్ధరాత్రి వరకు నాకాబంధీ కార్యక్రమాన్ని చేపట్టచేపట్టినట్లు ఎస్సై. టి.రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించామన్నారు.అసాంఘిక శక్తుల కార్య కలాపాలను నిరోధించడానికి శాంతి భద్రత దృష్ట్యా ప్రజల్లో భద్రత కల్పించడం ప్రధాన కారణమన్నారు. సమాజంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. దీనిలో భాగంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి వాటి రికార్డులను పరిశీలించామన్నారు. డ్రైవింగ్ చేసే వాహనదారులు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగిఉండాలన్నారువాహనాలకు సరైన నెంబర్ ప్లేట్లు, వాహనాల ఇన్సూరెన్సు ఉండాలన్నారు వాహనాల తనిఖీల్లో భాగంగా ప్రజల్లో భద్రతాభావాన్ని కలిగిస్తున్నామన్నారు ఈ తనిఖీలో తాళ్లపూడి స్టేషన్ సిబ్బంది ఉన్నారు

# గుంతా వారి వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మలు





**ప్రజా జ్యోతి తుగ్గలి :** మండలం పరిధిలోని జొన్నగిరి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గుంతా రఘు సోదరుడు గుంతా పెద్ద ఆంజనేయులు కుమార్తె రాజేశ్వరి, రాజు ల వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ, కే డి సి సి మాజీ వైస్ చైర్మన్ ఎస్. రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి జగన్నాథ్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు టిఎండి ఉసేని, పెండేకల్ భాస్కర్ రెడ్డి, రాతన మోహన్ రెడ్డి, ఎర్రగుడి రామచంద్రారెడ్డి, తుగ్గలి మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ శభాష్పురం హనుమంతు, మాజీ ఎంపీపీ నాగప్ప, మాజీ వ్యవసాయ సలహా కమిటీ మాజీ చైర్మన్ సోమశేఖర్ రెడ్డి వైసిపి నాయకులు పకీరప్ప, మదనంతపురం నగేష్, టిడిపి నాయకులు పగిడిరాయి నక్కల దామోదర్ తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరైన వారందరికీ గుంతా రఘు సోదరుడు పెద్ద ఆంజనేయులు టపాసాలు పేర్చుతూ మేళ తాళాలతో స్వాగతం పలికి శాలువా పూలమాలతో సత్కరించి ఆహ్వానించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు భారీ సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

# ఎస్సీ వర్గీకరణకు సహకరించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

గుంతకల్లు ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):దళితుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వతోనే సాధ్యపడుతుం దని ఎస్సీ వర్గీకరణ బిల్లు మంత్రివర్గ మండలి ఆమోదంతో మరోసారి రుజువైందని గుంతకల్లు టిడిపి ఎస్సీ సెల్ నాయకులు చంద్రయ్య, మహాదేవ్,మల్లేష్, సురేంద్ర అన్నారు.ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు చంద్రయ్య, మహదేవ్,మల్లేష్,సురేంద్ర ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్వగృహం నందు కలిసి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు రుణపడి ఉంటామని అన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న షెడ్యూల్ కులాల (ఎస్సీ) వర్గీకరణ సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్ ను రాష్ట్ర క్యాబినెట్ లో ఆమోదం తెలిపినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని, షెడ్యూల్డ్ కులాలలో ని 59 ఉపకులాల మధ్య సామాజిక అంతరాయాలు,వెనుకబాటు తనం ఆధారంగా వర్గీకరణ చేపట్టి రని, ఇందుకు సంబంధించిన గతంలో నియమించిన జస్టిస్ రాజు రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదిక,సుప్రీంకోర్టు తీర్పులను పరిగణంలోకి తీసుకోని, జాతీయ ఎస్సీ కమిషన్ సూచనల మేరకు ముసాయిదా ఆర్డినెన్సును సిద్ధం చేశారని తెలిపారు. ఈ వర్గీకరణ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించారని తెలిపారు.విద్య,ఉద్యోగాల లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉప కులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయడం వర్షించదగ్గ విషయం అన్నారు. ఎస్సీ ఉప కులాలు ఏకీకృత సమానమై న పురోగతి కోసం ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించగలమని భావిస్తున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు.



# అకాల వర్షంతో నష్టపోయిన ఏజెన్సీ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు .
వేరుశనకు మద్దతు ధర 9200 కల్పించాలి .

**((ప్రజాజ్యోతి న్యూస్)/ జీలుగుమిల్లి** ఏజెన్సీ ప్రాంతంలో అకాల వర్షం విదురు గాలులతో పంటలు కోల్పోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మద్దతు ఇవ్వాలని పోలవరం మాజీ శాసనసభ్యులు బాలరాజు డిమాండ్ చేశారు.జీలుగుమిల్లి మండలంలోని పి అంకంపాలెం, కామయ్యపాలెం గ్రామాల్లో అకాల వర్షానికి నష్టపోయిన పొగాకు వేరుశనగ మొక్కజొన్న రైతుల పొలాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటను పరిశీలించి నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని మాజీ ముఖ్యమంత్రి వారిలో జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి రైతుల పక్షాన నిలబడి రైతులను ఆదుకునే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తామని మాజీ ఎంఎల్ఏ తెల్లం బాలరాజు అన్నారు. పార్టీ మండల అధ్యక్షులు చందా ప్రసాద్ ఆధ్వర్యంలో ఈరోజు ఆయన నష్టపోయిన రైతులను పరామర్శించారు.గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతుల కొరకు ప్రత్యేకంగా గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి సకాలంలో రైతులు వేసిన పంటలకు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా పలు సూచనలు సలహాలు ఇచ్చే విధంగా వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దునటువంటి విధానాలు అలాగే ప్రకృతి విపత్తుల వల్ల ఏదైనా నష్టం జరిగితే రైతు స్థిరీకరణ నిధి నుంచి ఆ రైతులను ఆదుకున్నటువంటి గత ప్రభుత్వం అన్నారు. రైతు పక్షపాత విధానాలకి తిలోదకాలిచ్చి ఈ రోజు ప్రభుత్వం కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా సరైన సమయంలో నష్టపరిహారం అందించకుండా రైతులను ఏడిపిస్తుంది అని కూటమి ప్రభుత్వంపై ప్రభుత్వం యొక్క రైతు వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వేరుశనగ ధర 9200 రూపాయలు ఉండేది ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో 6500 ఉన్నాయి ఈ విధంగా రైతు నటి విరుస్తుంది. ఈ కూటమి ప్రభుత్వం అని తూర్పార పట్టారు. రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం జైకరం కాదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. రేపు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాగానే రైతులకు గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని ఈ సందర్భంగా ఆయన స్థానిక రైతులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతులు ఆకుల రవి, ఉప్పల రాంపండు,ములకాల బాబు, తట్టుకొల్ల అంజి,పాల గాని చిన్న ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ సమస్యల పరిష్కారానికై 22న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా ను జయప్రదం చేయాలి

**పోడూరు, ఏప్రిల్18,ప్రజాజ్యోతి న్యూస్.** ఉపాధి హామీ సమస్యల పరిష్కారానికి ఈనెల 22వ తేదీన భీమవరం కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మూడి మోజేష్,అధ్యక్షులు తరపట్ల పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో ఉపాధి కూలీలకుపిలుపునిచ్చారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రెండు పూటల పని విధానాన్ని రద్దు చేయాలని వారు పోడూరు మండలం తూర్పుపాలెం లో శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ మస్తరు విధానాన్ని రద్దు చేసి బకాయి వేతనాలను వడ్డీతో కలిపి ఇవ్వా లన్నారు. ఉపాధి హామీకి బడ్జెట్లో రూ 2 లక్షల 40 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్స్ కొనసాగించా లన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ వికరణ పత్రం రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పి 4లో భూ పంపిణీ చేయాలన్నారు. జిల్లాల్లో అనర్ హుల చేతిలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు.వంద రోజులు పని చేసిన ప్రతి కూలి కుటుంబానికి పనిముట్లు టెంట్ ఇవ్వాలన్నారు. కుటుంబానికి రెండు వందల రోజు పని రోజుకి రూ.600 చొప్పున వేతనం ఇవ్వాలన్నారు.ఉపాధి మేట్లకు ఐదు రూపాయలు పారితోషకం అమలు చేయాలన్నారు. సెల్ ఫోను మంజూరు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రూప్ మేట్స్ పైన స్థానిక రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలన్నారు. ప్లే స్లిప్ లు,జాబ్ కార్డులు, పోస్ట్ ఆఫీస్ ద్వారా వేతనాలు ఇవ్వాలని,డెల్టా ప్రాంతం కావడం వల్ల పంట బోధలు గుర్రపు డెక్క తోడు ఇలాంటి పనులను కొనసాగించాలని వారు డైమండ్ చేశారు.

## శృంగవరపుకోట లో శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ చెన్నై ఫాక్స్ కాన్ సెల్ఫోన్ కంపెనీ లో ఉద్యోగాలు...



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట లో గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదివినటువంటి ఏడుగురు విద్యార్థులు ఫాక్స్ కాన్ సెల్ఫోన్ కంపెనీ లో ఉద్యోగాలు పొందారని కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ ఆర్ కే ప్రసాద్ తెలియజేశారు.విద్యార్థులు చదువు నుంచి రిలీవ్ అవ్వగానే వారు ఉద్యోగం సంపాదించారు కాబట్టి భవిష్యత్తులో వారు మంచి జీతభత్యాలు సంపాదించే అవకాశం ఉంటుంది అని తెలియజేశారు. ఆ ఏడుగురు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఎం భాస్కర రావు , కంప్యూటర్ అధ్యాపకులు సిహెచ్ మధు అభినందించడం జరిగింది. ఫైనలియర్ స్టూడెంట్స్ చెన్నైలో వున్నా ఫోస్కన్ కంపెనీ ఉద్యోగాలు పొందాలని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను..1.షాజియ్ ఎంపీసీఎస్, వైశాలి ఎంపీసీఎస్, ఎస్. భారతి ఎంపీసీఎస్, ఎల్ నాగమణి ఎంపీసీఎస్, జై తులసి ఎంపీసీ,కే నవ్య సిబిజెడ్, పి పూర్ణిమ బి బి ఏ. ఉద్యోగుల పొందడం కరస్పాండెంట్ ప్రసాద్ ఆనందించారు..

## నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ను కల్పించాలి...సీహెచ్ వోలు




**ప్రజాజ్యోతి తుగ్గలి :** విలేజ్ క్లినిక్ లో సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సమస్యలు పరిష్కరించాలని సీహెచ్ వోలు,స్రవంతి,శిరీష,శివ పార్వతి,శ్వేత, ఉమాదేవి, అంజలి, ఉమోరియ,మల్లిక,సహిన,మూలేశ్వరి లు తుగ్గలి హాస్పిటల్ ఎదుట ప్లకార్డుతో నిరసన చేపట్టారు.ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా25శాతం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పిహెచ్ సి డాక్టర్ హరితకు వినతి పత్రం అందజేశారు.

## ఘనంగా సి ఆర్ రాజన్ దంపతుల పెళ్లిరోజు వేడుకలు



**ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** రాష్ట్ర వన్నియకుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్ దంపతుల పెళ్లిరోజు వేడుకలను దామినేడు పదో వార్డు మెంబర్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి ఆర్ రాజన్ దంపతులను శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.అలాగే కేకును కట్ చేసి చిత్రపటాలను కానుకగా అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సి.ఆర్ రాజన్ మాట్లాడుతూ అభిమానుల మధ్య పెళ్లిరోజు వేడుకలను చేసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్ రాజన్ కుటుంబ సభ్యులు, ఆర్జే యూత్ , సిఆర్ రాజన్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆర్ సి ఎం చర్చ్ ఆధ్వర్యంలో పశ్చాత్తాప పరిశుద్ధ సిలువ మార్గము.



**( ప్రజాజ్యోతి న్యూస్)/జీలుగుమిల్లి** మానవులు చేసిన పాపముల కొరకై ఏసుప్రభువు కొరడాలతో దెబ్బలు తిని ఎన్నో బాధలు అనుభవిస్తూ సిలువ మ్రానిపై సిలువ వేయడం జరిగింది. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో శుక్రవారం ఆర్ సి ఎం చర్చ్ గురువులు అంతయ్య సహాయ గురువులు హృదయ రాజ్ సంఘ పెద్దల ఆధ్వర్యంలో మానవులు చేసిన పాపముల కొరకే పాప విముక్తి కావాలని విచారణ పురవీధులలో సిలువను మ్రోసుకొని పశ్చాత్తాప ప్రార్థనలు చేస్తూ జపమాలను జపిస్తూ సిలువ మార్గాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విచారణ గురువులు ఫాదర్ అంతయ్య మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే అంటే సరైన అర్ధం తెలియక చాలామంది పండగలా భావిస్తారని ఇందుకు కారణం ఆ పదంలో 'గుడ్' అంటే శుభం అని ఉండటమే. వాస్తవానికి గుడ్ ఫ్రైడ్ అంటే క్రైస్తవుల ప్రకారం మానవాళి చేసిన పాపాల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టాడని ఏసుప్రభువు ను సిలువపై వ్రేలాడదీశారని ఈ రోజును పవిత్ర శుక్రవారం, లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలుస్తారని యేసు ప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలుస్తారని క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకుంటూ ప్రార్థనలు చేస్తారని తెలిపారు. క్రైస్తఈ పరిశుద్ధ సిలువ మార్గంలో విచారణలో ఉన్న క్రైస్తవ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిలువ మార్గంలో పాల్గొన్న విశ్వాసులకు విచారణ గురువులు సంఘ పెద్దలు భోజన సదుపాయాలు ఏర్పాటు చేయగా యూత్ సభ్యులు మజ్జిగ మంచినీళ్లు ఏర్పాటు చేశారు.

## రాయలసీమ దళిత సంఘం గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జిగా దాసరి రవికుమార్ నియామకం



**గుంతకల్లు ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** రాయలసీమ దళిత సంఘం (ఆర్డీఎస్ ) గుంతకల్లు నియోజకవర్గ ఇంచార్జ్ గా దాసరి రవికుమార్ నియామకం అయినట్లు రవికుమార్ విలేకరులకు తెలిపారు. రవికుమార్ మాట్లాడుతూ ఆర్డీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు తగరం రామాంజినేయులు నాపై నమ్మకం వుంచి ఈ పదవి నాకు ఇచ్చిన తగరం రామాంజనేయులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు, నాపై నమ్మకం ను వమ్ము చేయకుండా షెడ్యూల్డు కులాల హక్కులు సంక్షేమ రక్షణపట్ల నిరంతర పోరాటం చేస్తానని అన్నారు.

## మస్కట్‌లో చిక్కుకున్న కార్మికులకు కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు భరోసా.



**శ్రీకాకుళం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి న్యూస్..** శ్రీకాకుళం జిల్లా నుండి ఉపాధి కోసం మస్కట్ వెళ్లిన కార్మికుల సమస్యపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు తక్షణమే స్పందించారు. మస్కట్‌లో నసీం ఆల్ సలాం కంపెనీ లో చేత పని లేకుండా, జీతభత్యాలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న 9 మంది తెలుగు కార్మికులతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం కార్యాలయం నుండి వీడియో కాల్ ద్వారా మాట్లాడి అక్కడి పరిస్థితులను గురించి అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు.కార్మికులు తమ సమస్యలను కేంద్ర మంత్రికి వివరించగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వారిని త్వరితగతిన స్వదేశానికి సురక్షితంగా తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడుతామని వారికి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే కార్మికుల కుటుంబాలు ఏమాత్రం అధైర్య పడొద్దని, ప్రభుత్వం తరపున కార్మికులకి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## కోలాహలంగా రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ దంపతుల పెళ్లిరోజు వేడుకలు



**ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** రాష్ట్ర వన్నియకుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్ దంపతుల పెళ్లిరోజు వేడుకలను చిత్తూరు పార్లమెంట్ సెక్రెటరీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి ఆర్ రాజన్ దంపతులను శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.అలాగే కేకును కట్ చేసి చిత్రపటాలను కానుకగా అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సి.ఆర్ రాజన్ మాట్లాడుతూ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్ రాజన్ కుటుంబ సభ్యులు, దాసు, శేషాద్రి, మణికంఠ ,శివ, కార్తీక్ ,వంశీ సుబ్బు సిఆర్ రాజన్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సి ఆర్ రాజన్ కు పెళ్లిరోజు శుభాకాంక్షల వెల్లువ



**ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** రాష్ట్ర వన్నియకుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్ దంపతుల పెళ్లిరోజు వేడుకలను శుక్రవారం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించిన విషయం విదితమే. ఈ క్రమంలో తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి , తిరుచానూరు టిడిపి కార్యదర్శి సాయి రాయల్ సిఆర్ రాజన్ దంపతులను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు జనసేన పార్టీ క్రియాశీలక సభత్వ నమోదు కార్డుల పంపిణీ

క్రియాశీలక వాలంటీర్లు కార్యక్రమానికి హాజరు కావాలి

జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్




**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** 2024 జూలై నెలలో చేపట్టిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా క్రియాశీలక వాలంటీర్లు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా క్రియాశీలక సభ్యుల సభ్యత్వ కార్డులను , నమోదు చేయించిన వాలంటీర్ల కు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం లో శనివారం నాడు సిబ్బంది ద్వారా నియోజకవర్గ కార్యాలయంలో అందజేయడం జరుగుతుందన్నారు. కావున సభ్యత్వ నమోదు చేయించిన క్రియాశీలక వాలంటీర్లు అందరూ కూడా నేడు మధ్యాహ్నం 3 గంటలకు జనసేన పార్టీ ఆముదాలవలస నియోజకవర్గ కార్యాలయమునకు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా తుగ్గలి ఎంపీపీ స్కూల్ విద్య కమిటీ మాజీ చైర్మన్ కుమార్తె వివాహం.

:- మాజీ ఎం.పీ.టీ.సీ వల్లే వెంకటేష్.

:- బిజెపి మండల అధ్యక్షుడు టైలర్ లక్ష్మన్న.

:- బి.వి.ఎస్ పత్తికొండ నియోజకవర్గం కార్యదర్శి వి వి నాయుడు.




**ప్రజా జ్యోతి తుగ్గలి** మండలం కేంద్రమైన తుగ్గలి ఎంపీపీ స్కూల్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ చెలిమి ఈశ్వరప్ప కుమార్తె వివాహం మండలం పరిధిలోని కోతి కొండ గ్రామంలో వరుని స్వగృహం నందు ఘనంగా వివాహం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బివిఎస్ పత్తికొండ నియోజకవర్గం కార్యదర్శి వి వి నాయుడు, తుగ్గలి మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్ , బిజెపి తుగ్గలి మండల అధ్యక్షుడు టైలర్ చక్రాల లక్ష్మన్న, బి.వి.ఎస్ తుగ్గలి మండల అధ్యక్షుడు చెన్నకేశవ నాయుడు లు విచ్చేశారు. ఈ వివాహంలో వారు అంతా కలిసిన సందర్భంగా తుగ్గలి మాజీ ఎం.పీ.టీ.సీ వల్ల వెంకటేష్ మాట్లాడుతూ బోయ వాల్మీకులు రాజకీయంగా ఏ పార్టీలో అయినా ఉండండి కానీ మన భవిష్యత్తు మన జాతి భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే మనమంతా కలిసిమెలిసి ఐకమత్యంతో ఉంటేనే మన ఎస్.టీ పునరుద్ధరణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో బివిఎస్ పత్తికొండ నియోజకవర్గం కార్యదర్శి వి వి నాయుడు, బివిఎస్ తుగ్గలి మండల అధ్యక్షుడు చెన్నకేశవ నాయుడు, తుగ్గలి గ్రామ వాల్మీకి నాయకులు మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్, తుగ్గలి ఎంపీపీ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ చెలిమి ఈశ్వరప్ప, బిజెపి తుగ్గలి మండల అధ్యక్షుడు టైలర్ చక్రాల లక్ష్మన్న, తలారి హంపయ్య, తలారి నాగేష్, అరవ భీముడు, అరవ మహేష్, బోయ మునిస్వామి, చెలిమి చెన్నయ్య, చెలిమి వెంకటరామయ్య, చెలిమి గోవిందు కోతి కొండ, చెవి గోగుల పరమేష్, చెవి పోగుల మధు, మట్టి వీరాంజనేయులు, కోతి కొండ బోయ వాల్మీకులు రమేష్ నాయుడు, గోపాలు, రవికుమార్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రోడ్డు ప్రమాదాలు , మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం

ఎస్. ఐ సత్యన్నారాయణ




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** సంకల్పం కార్యక్రమంలో భాగంగా పొందూరు మండలం లోలుగు గ్రామంలో సైబర్ నేరాలు , రోడ్డు ప్రమాదాలు , మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల జీవితం అందకారమవుతుందన్నారు. శారీరకంగా , మానసికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుందని మాదక ద్రవ్యాలను విక్రయించడం,వినియోగించడం చట్టరీత్యా నేరమని తెలిపారు.మాదక ద్రవ్యాల నివారణే ద్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గంజాయి సరఫరా, వినియోగం ,విక్రయం వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా గంజాయి విక్రయించిన , సేవించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా గంజాయి సేవించినా , విక్రయించిన తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సైబర్ క్రైమ్ బారిన పడకుండా ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని నెంబర్లతో ఫోన్ లలో వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ప్రతీ ఒక్కరూ హెల్మెట్ విధిగా ధరించాలని తెలిపారు. అనంతరం వావిలపల్లి పేట జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు.

## మత విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలి

-జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల-



**ప్రజా జ్యోతి ( బూర్జ)** తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలో ఆవుల మృతి చెందడంపై వైసీపీ ఆరోపణలు చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతోందని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల జయరాం విమర్శించారు. శుక్రవారం కొల్లివలసలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కోటి మంది దేవతలతో సమానంగా చూసే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని, అటువంటి వారికి పుట్టగతులుండవన్నారు. సుమారు 260 మంది ఉద్యోగులు గోవుల సంరక్షణకు పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ఇవేవీ వైసీపీ నేతలకు కనిపిం చకపోవడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జయరాం డిమాండ్ చేశారు.

## శృంగవరపుకోటలో శ్రీ లక్ష్మీ గణేష్ ఫైర్ వర్క్స్‌లో ఎటువంటి లైసెన్స్ లేకుండా తయారు చేస్తున్న వారిపై కేసు నమోదు చేశారు..




**శృంగవరపుకోట, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** ఎస్.కోట పోలీసుల వారికి వచ్చిన నమ్మకమైన సమాచారం మేరకు రు. కోట లోని నూకలమ్మ అమ్మవారి గుడి దగ్గర ఉన్నా శ్రీ లక్ష్మీ గణేష్ ఫైర్ వర్క్స్ లో ఎటువంటి లైసెన్స్ లేకుండా తాయారు చేస్తున్న 2,31,250/- విలువ చేసిన మందుగుండు సామాగ్రిణి దాసరి దేముడు బాబు అను వ్యక్తి దగ్గర నుండి వశపరుచుకుని అనుమతులు లేకుండా ఫైర్ క్రాకర్స్ ను అమ్ముతున్నందుకు సదురు వ్యక్తి పై కేసు నామోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము.

## గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధి కి సహకరించండి

జిల్లా ఇంచార్జ్ మంత్రి భరత్ తో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్లు ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** అనంతపురం ఆర్ అండ్ బి అతిధి గృహంకి నందు జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు పీజీవి భరత్ మరియు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ సమక్షంలో జిల్లా ప్రజాప్రతినిధులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం హాజరై గుంతకల్లు నియోజకవర్గం గుత్తి చెరువుకు నీళ్లు తీసుకురావ డానికి 2కోట్ల రూపాయలు నిధులు విడుదల చెయ్యాలని అలాగే నియోజకవర్గం లోని పలు గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మంత్రి టీజీ వి భరత్ ని కోరడం జరిగింది.. ఈ కార్యక్రమం లో అనంతపు రం జిల్లా ప్రజా ప్రతినిధులు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ నా లక్ష్యం.



**కొత్తూరు ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి న్యూస్..** ప్రజా సేవే నా లక్ష్యమని కొత్తూరు మండల టిడిపి నాయకుడు శేపాన విక్రమ్ అన్నారు. కొత్తూరు మండలం కురిగాం గ్రామానికి చెందిన తన సొంత గ్రామంతో పాటు మండలంలో కూడా ప్రజాసేవ కార్యక్రమాలు చేస్తున్నారు. జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందా రావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతల్లో ఒకరైన తులసి వరప్రసాద్ తో పాటు జిల్లా నాయకుల్లో కూడా విక్రమ్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆటు కురిగాం పంచాయతీ లో కూడా అభివృద్ధికి బాటలు వేస్తూ అందరిని కలుపుకొని వెళ్తూ గ్రామంలో తన సొంత డబ్బులు తో పేదవారికి సహాయం చేస్తూ, కురిగాం గ్రామ అభివృద్ధికి అడుగులు వేస్తున్నారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సహకరిస్తే కొత్తూరు మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి వీలవుతుందని శేపాన విక్రమ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## జనసేన పార్టీ మండల అధ్యక్షులు సమక్షంలో లబ్ధిదారులకు సీఎంర్ఫ్ చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే చిర్రి



**(ప్రజాజ్యోతి న్యూస్)/జీలుగుమిల్లి** జీలుగుమిల్లి మండల కేంద్రంలో బర్రింకలపాడు జనసేన పార్టీ క్యాంప్ కార్యాలయంలో మండల అధ్యక్షులు సమావేశంలో సీఎంర్ఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూతగా ఇప్పటివరకు పోలవరం నియోజవర్గంలోని ఏడు మండలాలలో ఇప్పటివరకు 100 చెక్కులు అందించినట్లు పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి ,సీఎం నారాచంద్రబాబు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి, నాదెండ్ల మనోహర్ కి, లోకేష్ కి ప్రత్యేక కృత్ఞతలు చెప్పారు. కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.

# ఈనెల 29న గుంతకల్లు పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవ సభ

**గుంతకల్లు ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** బహుజన సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ సంఘాల ఐక్యతతో మహాత్మ జ్యోతిబాపూలే మరియు భారతరత్న,బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గార్ల జయంతి ఉత్సవ సభ ఈనెల తేదీ 29 న మంగళవారం సాయంత్రం 4 గంటలకు, గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు పెద్ద ఎత్తున జయంతి ఉత్సవ సభను నిర్వహించడం జరుగుతుం ది.ఈ ఉత్సవ సభకు సంబంధించి కరపత్రాలను శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర రజక సంఘం నాయకులు దేవేంద్రప్ప చే విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా విచ్చేసిన బి ఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలను ఆశయాలను ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు తెలియజే యడమే ఈ సభ ముఖ్య ఉద్దేశ్యం అని, ఈ సభకు రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్, రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర సమన్వయ కర్త జై. పూర్ణచంద్రరావు ఐపీఎస్, రిటైర్డ్ డిజిపి,రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్. జె.మల్లికల్, రాష్ట్ర కార్యదర్శి మరియు రాయలసీమ జోన్ ఇంచార్జ్ గద్దల నాగభూషణం విచ్చేయుచున్నారు,కావున ఈ జయంతి ఉత్సవ సభకు గుంతకల్లు,గుత్తి,పామిడి పట్టణ,మండలాల దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలు,అంబేద్కర్ వాదులు, అభ్యుదయవాదులు విరివిగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరినారు.



ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ బైనేని శ్రీనివాసరాజు, నియోజకవర్గ అధ్యక్షులు విజయ్,కన్వీనర్ లు బి వెంకట కొండయ్య, దేవర కురువ శివన్న, వాల్మీకి సేవా సమితి ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లప్ప, ఏకలవ్య ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మరియు కౌన్సిలర్ వై సుధాకర్, హజరత్ ఖాజా గరీబ్ నవాజ్ కమిటీ అధ్యక్షులు హఫీజ్ అబ్దుల్ మాలిక్, బేడ బుడగ జంగం అధ్యక్షులు గిడ్డయ్య, కుమ్మర సంఘం కార్యదర్శి కుమ్మర తిమ్మప్ప, మాల మహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాల కల్లమడి పుష్పాంజలి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవా సమితి అధ్యక్షులు ఎం ధనరాజ్ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ జయరాం మరియు వివిధ కుల సంఘాల నాయకులు, బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహన తనిఖీలు చేసిన జిల్లా పోలీసులు

**సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 136 వాహనాలు సీజ్**

**అక్రమ రవాణా, నేరాల నియంత్రణే లక్ష్యంగా వాహన తనిఖీలు**


**బాపట్ల ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం రాత్రి 9:00 నుండి 11 గంటల వరకు జిల్లా పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు చెయ్యడం జరిగింది. చీరాల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, బస్టాండ్ సెంటర్, పేరాల గేటు వద్ద, ఈపురుపాలెంలో, బాపట్ల పట్టణంలోని చీలి రోడ్లో జరిగిన వాహన తనిఖీలలో ఎస్పీ స్వయంగా పాల్గొని వాహన తనిఖీలు నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో జిల్లా పోలీస్ అధికారులు సిబ్బందితో పాటు అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పీలు, ఏఆర్ డి.ఎస్.పి, ట్రైనీ డిఎస్పీ లు పాల్గొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలను ఎంచుకొని తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని 31 ప్రదేశాలలో 3799 వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. వీటిలో సరైన ధ్రువపత్రాలు లేని 136 అనుమానిత వాహనాలను సీజ్ చేసినారు. 268 వాహనాలకు చలానాలు విధించారు, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 14 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం చేసినారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు అడ్డుకట్ట వెయ్యడానికి అనుమానాస్పద వ్యక్తులు, నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడానికి ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి, అక్రమ రవాణాను



కట్టడి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన తనిఖీలు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలను, వాహన చట్టాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు, కారులలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కట్టడికి ఇటువంటి ఆకస్మిక తనిఖీలు చేస్తూ ఉంటామని తెలిపారు. జిల్లాలో నేరాలను నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పి కోరారు.

# మామిడిని దెబ్బతీసిన అకాల వర్షాలు

**వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. వీచిన ఈదురుగాలులకు ఉమ్మడి జిల్లాలోని చాలా చోట్ల మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందల ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలగా.. అధికారులు పంట నష్టంపై వివరాలు సేకరించే పనిలో పడ్డారుమామిడి తోటలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 34 వేల ఎకరాల్లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలోనే ఎక్కువ శాతం మామిడి తోటలు ఉన్నాయి. ఈ జిల్లాలో మొత్తంగా 14,560 ఎకరాల మేర మామిడి తోటలు ఉండగా, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో 9,600, జనగామ జిల్లాలో 6,700, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,500, ములుగు జిల్లాలో 750 ఎకరాల పైగా మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. ఏటా పూత పూసింది మొదలు.. కాయలు కోతకు వచ్చే వరకు మామిడి రైతులు పెట్టుబడి రూపంలో రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. అయినా వాతావరణ పరిస్థితులు అనుకూలించక పూత రాలడం, అకాల వర్షాలు, వడగండ్ల వానలు దిగుబడిని చాలావరకు దెబ్బ తీస్తున్నాయి. ఫలితంగా ఏటా మామిడి రైతులకు నష్టాలే మిగులుతుండగా, ఈసారి కూడా పరిస్థితి అలాగే ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారుఇప్పటికే మామిడి పంట్ల సీజన్ నడుస్తుండటంతో చాలా చోట్లా కాయలు కోతకు వచ్చాయి. ఈ క్రమంలోనే నాలుగైదు రోజుల కిందట ఉమ్మడి జిల్లాలోని మహబూబాబాద్, జనగామ, వరంగల్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ప్రధానంగా కోతకు వచ్చిన మామిడి కాయలు రాలాయి. ఇదిలాఉంటే మంగళవారం అర్ధరాత్రి కురిసిన ఈదురుగాలుల వానకు నష్టం మరింత ఎక్కువైంది.




ప్రధానంగా మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలతో పాటు హనుమకొండ జిల్లాలోని పరకాల, నడికూడ, శాయంపేట మండలాల్లో కురిసిన వర్షానికి చాలాచోట్ల మామిడి పంటలు దెబ్బతిన్నాయి. చెట్లకు ఉన్న కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి వీచిన ఈదురు గాలులు, భారీ వర్షాలకు చాలా చోట్లా పంటలు దెబ్బతిన్నాయి. పరకాల, శాయంపేట, ఆత్మకూరు, నడికూడ మండలాల్లో నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. చాలా చోట్లా కోతకు వచ్చిన వరి నేలవాలగా, కళ్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. ఇక మొక్కజొన్న కూడా నేలవాలగా, మామిడి తోటల్లో చాలావరకు కాత నేలరాలి తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కాగా పంట నష్టంపై నివేదిక తయారు చేసేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ఫీల్డ్ విజిట్ చేస్తున్నారు. ఎక్కడెక్కడ.. ఏఏ పంటలు.. ఎంత మేర దెబ్బతిన్నాయో రిపోర్ట్ తయారు చేస్తున్నారు. నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని ఆఫీసర్లు చెబుతుండగా, నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్



**అన్నవరం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదానం చేసిన 108 మంది రక్తదాతలు కాకినాడ జిల్లా తొండంగి మండలం వేమవరం గ్రామంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన కార్యక్రమానికి అనేక మంది యువతీ, యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం జరిగింది. శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (యన్.ఎస్. ఆర్) మండుటి ఎండను సైతం లెక్క చేయకుండా 108 మంది రక్తదాతలు వచ్చి రక్తదానం చేసి ప్రాణదానం చేసిన ప్రతి ఒక్కరికి ఫౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సప్తగిరి హేచరీస్ అధినేత పెదబాబు, కొయ్య శ్రీనిబాబు, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకు సతీష్ విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు, ఇతర హేచరీల ఓనర్స్, ఫౌండేషనకు ఇప్పటి వరకు ఆర్థిక సహకారం అందించిన చేతులు మీదగా రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు మెమెంటో, సర్టిఫికెట్, శాలువతో చిరు సత్కరం చేయడం జరిగింది. అనంతరం తుని పరిసర ప్రాంతాలలో నిస్వార్ధంగా సర్వీస్ చేస్తున్నా సేవకులకు కూడా మెమెంటోతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, వేమవరం గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గున్నారు.

## స్వామివారిని దర్శించుకున్న తుమ్మ రామస్వామి




**అన్నవరం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం శుక్రవారం కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మ రామస్వామి (బాబు )దేవస్థానం విచ్చేసి స్వామివారి దర్శించుకున్న రు వారికి దేవస్థానం ఏఈఓ దామోదర్ కృష్ణారావు ప్రసాదం అందజేశారు తధానంతరం దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజర్ శ్రీ నరేంద్ర పటేల్ శ్రీ సత్యనారాయణ స్వామి వారి దర్శనం వచ్చి ఉన్నారు వీరికి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు ఆలయ మర్యాదలతో వారికీ ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## భావన్నారాయణస్వామి నూతన రథం నిర్మాణం పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామి వారికి నూతన రథం నిర్మాణం పనులను బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పరిశీలించారు శ్రీ బావన్నారాయణ స్వామి దేవాలయానికి చెందిన నూతన రథం పనులపై శిల్పి గణపతి ఆచారి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాసమూర్తితో చర్చించారు. శిల్పి గణపతా చారి మాట్లాడారు బావ దేవుడు తిరునాళ్ల దగ్గరలో ఉన్నందువలన త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే తెలిపారు అనంతరం భావదేవుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించార

## భారీగా పెరుగుతున్న కాస్ట్ ఆఫ్ లివింగ్

**హైదరాబాద్ :** ప్రాథమిక విద్య పూర్తి అయిన తర్వాత ఉన్నత విద్యా కోసం చాలామంది విద్యార్థులు పట్టణాలకు లేదా నగరాలకు వెళుతూ ఉంటారు. పట్టణాల్లో చదువు పూర్తి చేసుకున్న వారు ఉపాధి కోసం నగరాలకు వెళుతూ ఉంటారు. తెలంగాణలో ఏ మూలనో ఉన్న వారు సైతం హైదరా బాదులో జీవించాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు. ఎందుకంటే హైదరాబాదులో ఏదో ఒక పని చేసుకుంటూ ఉపాధి పొందవచ్చని.. అలాగే డబ్బు బాగా సంపాదించవచ్చని అనుకుంటారు. అయితే ప్రస్తుత కాలంలో జీతాలతో పాటు.. ఖర్చులు కూడా బాగానే పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటి అద్దె విషయంలో తడిసి మోపెడ అవుతుందని ఇక్కడికి వలస వచ్చిన వారు చెబుతున్నారు. వచ్చే జీవితంలో సగం వరకు ఇంటి అద్దె చెల్లించడానికి సరిపోతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం అద్దె రేట్లు హైదరాబాదులో ఎలా ఉన్నాయో చూద్దాం..

# బీపీతో ఇబ్బందిపడుతున్నారా?



రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422ఎగ్ర పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు. అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.

# సమ్మర్‌లో పిల్లలకు వచ్చే సమస్యలు



వేసవి తీవ్రతరం అవుతున్న కొద్దీ పిల్లల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడటం ప్రారంభమైంది. ఎండ, చెమట, కలుషిత నీరు, మురికి కలిసి పిల్లలను అనారోగ్యానికి గురి చేస్తుంది. ముఖ్యంగా మూడు వ్యాధులు పిల్లలకు వేసవిలో ఎక్కువగా సంభవించే ప్రమాదం ఉంది. వేసవి తీవ్రతరం అవుతున్న కొద్దీ పిల్లల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడటం ప్రారంభమైంది. ఎండ, చెమట, కలుషిత నీరు, మురికి కలిసి పిల్లలను అనారోగ్యానికి గురి చేస్తుంది. ముఖ్యంగా మూడు వ్యాధులు పిల్లలకు వేసవిలో ఎక్కువగా సంభవించే ప్రమాదం ఉంది. అందువల్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి. ఈ వ్యాధుల గురించి, వాటి నుంచి తప్పించుకోవడానికి సులభమైన మార్గాలను తెలుసుకుందాం. పిల్లలు చాలా సేపు ఎండలో ఆడుకుంటూ లేదా బయటకు వెళితే శరీర ఉష్ణోగ్రత హఠాత్తుగా పెరుగుతుంది. దీనివల్ల వడదెబ్బ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల తలనొప్పి, మైకం, అలసట, స్పృహ కోల్పోవడం వంటివి సంభవించవచ్చు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య పిల్లలను ఎండలో బయటకు వెళ్లనివ్వకండి. తేలికైన, కాటన్ బట్టలు ధరించేలా చూడండి. తలను కప్పి ఉంచండి. నీరు, నిమ్మరసం లేదా గ్లూకోస్ వంటి ద్రవపదార్థాలు తప్పనిసరిగా తాగించండి. వేసవిలో ఆహారం, పానీయాలు త్వరగా పాడైపోతాయి. అంతేకాకుండా రోడ్డు పక్కన అమ్మే ఐస్‌క్రీమ్ లేదా బహిరంగ నీటి వల్ల కడుపు చెడిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పిల్లలకు ఇలాంటి వస్తువులు తినిపిస్తే డయేరియా, కడుపు ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుంది. ఇది కొన్నిసార్లు తీవ్రంగా కూడా మారవచ్చు. పిల్లలకు ఎల్లప్పుడూ ఇంట్లో తాజాగా, శుభ్రంగా ఉన్న ఆహారం ఇవ్వండి. బయటి నీరు లేదా బహిరంగంగా ఐస్‌తో చేసిన వస్తువులను ఎట్టిపరిస్థితిలో ఇవ్వకండి. చేతులు కడుక్కోవడం అలవాటు చేయండి. ముఖ్యంగా ఆహారం తినే ముందు, వాష్‌రూమ్ నుంచి వచ్చిన తర్వాత చేతులు కడగండి. వేసవిలో పిల్లలకు టైఫాయిడ్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ సీజన్‌లో కలుషిత నీరు, బాసి ఆహారం వల్ల బ్యాక్టీరియా సంక్రమణం జరుగుతుంది. దీనివల్ల టైఫాయిడ్ వస్తుంది. ఈ వ్యాధిలో జ్వరం, తలనొప్పి, కడుపు నొప్పి వంటి లక్షణాలు ఉంటాయి. ఒకవేళ పిల్లలలో 3 రోజుల కంటే ఎక్కువ ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్ష చేయించండి. రిపోర్ట్ పాజిటివ్ వస్తే వెంటనే వైద్యుడి సలహా తీసుకోండి. పిల్లలను ఎక్కువగా హైడ్రేటెడ్‌గా ఉంచండి. వారికి నీరు తాగించండి. ఇంటి ఆహారం, శుభ్రతను సరిగ్గా జాగ్రత్తగా చూసుకోండి. బాసి ఆహారం, మురికి నీరు తాగడానికి ఇవ్వకండి. అలసట, తీవ్ర జ్వరం, మైకం లేదా వాంతులు వంటి సమస్యలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# నిమ్మకాయ తొక్కల ప్రయోజనాలు





నిమ్మకాయలు మనం పులిహోర చేసుకోవడానికి, సోడా లలో, షర్బత్ లలో.. ఇలా రకరకాలుగా ఫుడ్ లో వాడుతుంటాము. నిమ్మకాయలు మనం పులుపు కోసం వాడుతుంటాము. అయితే నిమ్మకాయలు వాడినప్పుడు మనం అందరం వాటి తొక్కలు పడేస్తుంటాము. కానీ నిమ్మకాయ తొక్కలను ఉపయోగించి మనం ఇంటిని ఎంతో సువాసనభరితంగా మరియు ఇంటిని శుభ్రంగా ఉంచుకోవచ్చు. నిమ్మకాయ తొక్కలతో కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. లినిమ్మకాయ తొక్కలతో మనం రూమ్ ఫ్రెషనర్ ను తయారుచేసుకోవచ్చు. నిమ్మకాయ తొక్కలను కొన్నింటిని కుండలో వేసి వాటికి కొద్దిగా రోజ్ మేరీ నూనె లేదా ఆ చెట్టు యొక్క చిన్న బెరడు ముక్కను వేయాలి. ఆ తరువాత దానిని కాసేపు స్టవ్ మీద పెట్టి వేడి చేయాలి. అప్పుడు మనకు దాని నుండి మంచి సువాసన అనేది వెలువడుతుంది. నిమ్మకాయ తొక్కలను బాగా ఎండబెట్టాలి. అవి బాగా ఎండిన తరువాత వాటిని పొడి చేయాలి. ఆ పొడిని చిన్న చిన్న సంచులలో వేసి మన ఇంటి మూలల్లో పెడితే మంచి సువాసన వస్తుంది. ఇలా నిమ్మకాయ తొక్కలతో రూమ్ ఫ్రెషనర్ ను రెండు విధాలుగా తయారుచేసుకోవచ్చు. నిమ్మకాయ తొక్కలలో ఆమ్ల యాంటి- బ్యాక్టీరియా లక్షణాలు ఉంటాయి కాబట్టి దీనిని క్లీనింగ్ స్ప్రే గా ఉపయోగించుకోవచ్చు. దాని కొరకు నిమ్మకాయ తొక్కలను, వైట్ వెనిగర్ ను ఒక కూజా లో వేసి రెండు వారాల పాటు ఉంచాలి. అలా ఉంచడం వలన అది ఒక క్లీనింగ్ స్ప్రే గా తయారవుతుంది. దీనిని ఒక ఖాళీ స్ప్రే బాటిల్ లో పోసుకొని సగం నీరు కలుపుకొని స్టీల్, గాజు వంటి వస్తువులు క్లీన్ చేసుకోవడానికి స్ప్రే గా వాడుకోవచ్చు. నిమ్మకాయ తొక్కలకు నీళ్లను కలిపి మైక్రో ఒవేన్ లో మూడు నిముషాలు ఉంచితే దానిలో మరకలు అన్నీ పోతాయి. నిమ్మకాయ తొక్కలను బాగా ఎండబెట్టి పొడి చేసుకుంటే దానిని మనం వంటకాలలో కూడా ఉపయోగించుకోవచ్చు. సలాడ్లు, ఉడికించిన కూరగాయలలో చల్లుకుంటే రుచి బాగుంటుంది.

# ఈ ఎర్రటి పండ్లు తింటే బరువు తగ్గి నాజుగ్గా అవుతారు!



స్ట్రాబెర్రీలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అధిక బరువు తగ్గడానికి హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం.. ఎందుకంటే ఇది ఆకలిని నియంత్రించడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. ఇది కేలరీలను మరింత సమర్థవంతంగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది. స్ట్రాబెరీలు తీసుకోవడం వల్ల ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిని రెగ్యులర్ గా తీసుకుంటే బరువు సులభంగా తగ్గిపోతారు. వెయిట్ లాస్ జర్నీలో ఉన్న వాళ్ళు తినాలి. అంతేకాదు ఎండ కాలం ఈ పండు తీసుకోవడం వల్ల మంచి హైడ్రేషన్ అందిస్తుంది. ఇది మెటబాలిజం రేటును కూడా పెంచుతుంది. మన శరీరానికి తగిన హైడ్రేషన్ అందిస్తుంది. స్ట్రాబెర్రీలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అధిక బరువు తగ్గడానికి హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం.. ఎందుకంటే ఇది ఆకలిని నియంత్రించడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. ఇది కేలరీలను మరింత సమర్థవంతంగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది. బరువు తగ్గించే ఆహారం కోసం స్ట్రాబెర్రీలను తీసుకోవడం బెస్ట్ చాయిస్ అంటున్నారు నిపుణులు. స్ట్రాబెర్రీలు యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఇవి హానికరమైన ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షిస్తాయి. స్ట్రాబెర్రీలలోని యాంటీఆక్సిడెంట్లు, ఆంథోసైనిన్లు, ఎలాజిక్ ఆమ్లం వంటివి ఈ హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కేలరీలను బర్న్ చేయడానికి మరింత అనుకూలంగా చేస్తాయి. స్ట్రాబెరీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది సెల్ డామేజ్ కాకుండా కాపాడుతుంది. ఈ పండు క్యాలరీలు బర్న్ చేసే కెపాసిటీ కలిగి ఉంది. అంతేకాదు రక్తంలో షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుతుంది గ్లైసెమిక్ సూచీ తక్కువగా ఉంటుంది. స్ట్రాబెర్రీలు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటాయి. ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

# సెర్వైకల్ నొప్పితో బాధపడుతున్నారా?



ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగు తుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. మెడలో బిగుసుకుపోవడం, భుజాలలో ఒత్తిడి, తలనొప్పి, వీపు నొప్పి వంటివి సెర్వైకల్ లక్షణాలుగా ఉండవచ్చు. సెర్వైకల్ నొప్పిని తగ్గించడానికి మీరు కొన్ని వ్యాయామాల సహాయం తీసుకోవచ్చు. ఈ వ్యాయామం మెడ బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కండరాలను సడలిస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి నిటారుగా కూర్చోండి లేదా నిలబడండి. ఆ తర్వాత మెడను నెమ్మదిగా ముందుకు వంచండి. ఆపై వెనుకకు వంచండి. ఈ ప్రక్రియను 5 నుండి 10 సార్లు చేయండి. దీని వల్ల సెర్వైకల్ నొప్పి తగ్గవచ్చు. ఇది మెడ సౌలభ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి తలను నెమ్మదిగా కుడి వైపుకు తిప్పండి. కొన్ని సెకన్ల పాటు ఆపండి. ఆ తర్వాత తలను ఎడమ వైపుకు తిప్పండి. రెండు దిశలలో ఒక్కొక్కటి 5 సార్లు చేయండి. ఇది మెడ పక్కని కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. తలను నెమ్మదిగా కుడి వైపుకు వంచండి (చెవిని భుజం వైపు తీసుకురండి). 10 సెకన్ల పాటు ఆపండి. ఆపై ఎడమ వైపుకు పునరావృతం చేయండి. ఈ ప్రక్రియను 3-4 సార్లు చేయండి. ఈ భంగిమ మీ మెడ స్థానాన్ని మెరుగుపరుస్తుంది. సెర్వైకల్ నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని చేయడానికి మీ వీపు, మెడను నిటారుగా ఉంచండి. ఆపై గడ్డాన్ని మెడ వైపు నెమ్మదిగా లోపలికి లాగండి. 5 సెకన్ల పాటు ఆపి, ఆ తర్వాత సాధారణ స్థితికి తిరిగి వెళ్లండి. దీన్ని 10 సార్లు పునరావృతం చేయండి.

# పుచ్చకాయ గింజలు పడేస్తున్నారా?



వేసవి కాలంలో అనేక రకాలైన పండ్లు అందుబాటులో ఉంటాయి. పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వేసవిలో ఎక్కువ మంది తినే పండ్లలో పుచ్చకాయ కూడా ఒకటి. ఇది మన శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉంచుతుంది. శారీరక ప్రయోజనాలు మాత్రమే కాదు.. మానసిక ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. అయితే, అందరూ పుచ్చకాయ తినేసి దాని విత్తనాలు పడవేస్తుంటారు. కానీ, పుచ్చకాయ లాగే, దాని గింజలు కూడా అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయ విత్తనాలు పురుషులకు ఒక వరం లాంటివి అంటున్నారు నిపుణులు..పునరుత్పత్తి సంబంధిత సమస్యలకు గొప్ప ఉపశమనాన్ని అందిస్తుంది. పుచ్చకాయ గింజలు తినడం వల్ల స్పెర్మ్ కౌంట్ పెరగడమే కాకుండా సంతానోత్పత్తి కూడా మెరుగుపడుతుంది. దీనితో పాటు, ఇందులో ఉండే జింక్ స్పెర్మ్ నాణ్యతను పెంచడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ గింజల్లో కేలరీలు చాలా తక్కువ. బరువు తగ్గడానికి చాలా సహాయపడు తుంది. మరోవైపు, శరీరానికి అవసరమైన రాగి, జింక్, పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి ఖనిజాలు , పోషకాలు ఉన్నాయి. దీంతో శరీరంలో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పుచ్చకాయ గింజల్లోని మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. మీరు జీర్ణ సమస్యలతో బాధపడుతుంటే, పుచ్చకాయ గింజలను తీసుకోవడం మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పుచ్చకాయ గింజల్లోఅధిక స్థాయి మెగ్నీషియం ఉంటుంది. ఇది అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడబడుతుంది. ఇందులో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, జింక్, ఫోలేట్, పొటాషియం, రాగి సహజ మల్టీవిటమిన్‌గా పనిచేస్తాయి. ఈ గింజలను గ్రైండ్ చేసి ముఖానికి రాసుకోవటం వల్ల మీ చర్మం మెరుస్తూ ఉండటమే కాకుండా బ్లాక్ హెడ్స్ కూడా తొలగిపోతాయి. ఇది ముఖానికి మెరుపును తెస్తుంది. పుచ్చకాయ గింజలను ఎండలో ఆరబెట్టి కొద్దిగా వేయిస్తే.. దానిపై తొక్క ఈజీగా వచ్చేస్తుంది. అప్పుడు వాటిని స్టోర్ చేసుకోవచ్చు.

# బిజినెస్

# అంచనాలను అందుకోలేని ఇన్ఫోసిస్

## తగ్గేదేలే.. మళ్లీ పెరిగిన పసిడి ధరలు



పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్ష మార్కుకు చేరువైంది.. అంతర్జాతీయంగా ఏర్పడిన ఆర్థిక ఉద్రిక్తతలతో బంగారం రేటు చుక్కల నంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు, ఇంకా అంతర్జాతీయంగా నెలకొన్న పలు పరిణామాల నేపథ్యంలో పసిడి ధర రికార్డు స్థాయికి చేరింది. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 98వేలకు చేరుకుంది. తాజాగా బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది. 18 ఏప్రిల్ 2025 శుక్రవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.89,210, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.97,320 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,900 లుగా ఉంది. కాగా.. బంగారం పది గ్రాములపై రూ.10 మేర ధర పెరగగా.. వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. ఇంకా ప్రతిరోజూ ధరల్లో మార్పులు జరుగుతుంటాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,360, 24 క్యారెట్ల ధర రూ.97,470 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల రేటు రూ.97,320 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది.

## టీసీఎస్, వియనై కీలక ఒప్పందం




టాటా గ్రూప్ సంస్థలైన టాటా స్టీల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కీలక మైలురాయిలను సాధించాయి. టాటా స్టీల్ ట్యూబ్స్ విభాగం ఖీ25లో ఒక మిలియన్ టన్నుల ఉత్పత్తి, విక్రయాలను దాటి దేశంలో అత్యంత వైవిధ్యమైన ట్యూబ్స్ తయారీ సంస్థగా నిలిచింది. ముంబై: టాటా గ్రూప్ సంస్థలైన టాటా స్టీల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కీలక మైలురాయిలను సాధించాయి. టాటా స్టీల్ ట్యూబ్స్ విభాగం ఖీ25 లో ఒక మిలియన్ టన్నుల ఉత్పత్తి, విక్రయాలను దాటి దేశంలో అత్యంత వైవిధ్యమైన ట్యూబ్స్ తయారీ సంస్థగా నిలిచింది. ఒక మిలియన్ టన్నుల మైలురాయిటాటా స్టీల్ ట్యూబ్స్ విభాగం పెద్ద ఎత్తున నిర్మాణాలు, మెట్రోలు, విమానాశ్రయాలు, రైల్వేలతో సహా మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నుండి గిడ్డంగుల వంటి పారిశ్రామిక కార్యకలాపాల వరకు విస్తృత అనువర్తనాలను కలిగి ఉంది. ఈ ఉత్పత్తులు వాహన, చమురు, గ్యాస్ రంగాలతో పాటు రూఫ్ షెడ్స్, గేట్ల వంటి రిటైల్ అవసరాలకు సేవలందిస్తాయి. ఎంటర్‌ప్రైజ్-గ్రేడ్ జనరేటివ్ ఏఐ కంపెనీలలో ఒకటిగా ఉన్న వియనై సిస్టమ్స్‌తో భాగస్వామ్యం ద్వారా, కస్టమర్లకు వియనై హిలా ప్లాట్‌ఫారమ్ ద్వారా డేటాతో సంభాషించే అవకాశాన్ని టీసీఎస్ కల్పిస్తోంది. ఈ ప్లాట్‌ఫారమ్ సహజ భాషా సంభాషణలను అధునాతన డేటా విశ్లేషణలతో కలపడం ద్వారా, ఫైనాన్స్, సరఫరా గొలుసు, విక్రయాల రంగాలలో నిర్ణయాధికారాలకు సాంకేతిక నైపుణ్యం అవసరం లేకుండానే తక్షణ సమాధానాలను అందిస్తుంది. టీసీఎస్ సీఈవో, ఎండీ, కృతివాసన్ మాట్లాడుతూ.. "డేటాను సహజంగా, సులభంగా అర్థమయ్యేలా మార్చడం ఈ ఒప్పందం ఉద్దేశం. వియనైతో మా భాగస్వామ్యం ఈ కలను సాకారం చేస్తుంది. సీఎక్స్ఓలు తమ డేటాతో, వేగవంతమైన సమాధానాలు పొందగలరు. జనరేటివ్ ఏఐ వినియోగం ద్వారా, సంక్లిష్టతను తగ్గించి, మానవ కేంద్రీకృత విధానంతో వృద్ధి సాధించగలం" అని అన్నారు.


ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ గురువారం ప్రకటించి న ఆర్థిక ఫలితాలు మార్కెట్ వర్గాల అంచనాలను అందుకోలేకపోయాయి. మార్చి 31తో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరపు నాలుగో త్రైమాసికంలో ఇన్ఫోసిస్ ఏకీకృత నికర లాభం రూ.7,033 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి నమోదైన రూ.7,969 కోట్ల లాభంతో పోలిస్తే 11.7 శాతం తగ్గింది. క్యూ4లో కంపెనీ ఆదాయం మాత్రం 7.9 శాతం పెరిగి రూ.40,925 కోట్లకు చేరింది. గత ఏడాది మూడో త్రైమాసికంతో పోలిస్తే లాభం 3.3 శాతం పెరగగా.. ఆదాయం 2 శాతం తగ్గింది. కాగా, సమీక్షా కాలానికి సంస్థ నిర్వహణ లాభాల మార్జిన్ వార్షిక ప్రాతిపదికన 0.9 శాతం పెరగగా.. త్రైమాసిక ప్రాతిపదికన 0.3 శాతం తగ్గింది. 2024-25 ఆర్థిక సంవత్స రం మొత్తానికి లాభం 1.8్న వృద్ధితో రూ.26,713 కోట్లుగా, ఆదాయం 6.06 %ావతీ% పెరుగుదలతో రూ.1,62,990 కోటులగా నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదాయం (స్థిర కరెన్సీ ఆధారిత) 0-3 శాతం శ్రేణిలో వృద్ధి చెందవచ్చని ఇన్ఫోసిస్ అంచనా వేసింది. నిర్వహణ మార్జిన్ 20-22 శాతం నమోదుకావచ్చు ని కంపెనీ భావిస్తోంది. కాగా, గడిచిన ఆర్థిక సంవత్సరానికి కంపెనీ ఆదాయ వృద్ధిని 4..5-5 శాతంగా అంచనా వేసింది. క్యూ4లో కంపెనీకి ఆర్థిక సేవల రంగం నుంచి ఆదాయం 12.6 శాతం పెరగగా.. తయారీ రంగం నుంచి రెవెన్యూ 14 శాతం వృద్ధి చెందింది. ప్రాంతాలవారీగా చూస్తే, భారత మార్కెట్ నుంచి రాబడి 43.7 శాతం పుంజుకోగా.. యూరప్ రెవెన్యూ 15 శాతం పెరిగింది. కంపెనీకి కీలక మార్కెట్ అయిన ఉత్తర అమెరికా నుంచి ఆదాయం 0.4 శాతం తగ్గింది. గడిచిన క్వార్టర్‌లో 260 కోట్ల డాలర్ల విలువైన బడా డీల్స్‌ను కుదుర్చుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. దాంతో 2024-25 మొత్తానికి బడా ఆర్డర్ల విలువ 1,160 కోట్ల డాలర్లకు చేరుకుందని, అందులో 56 శాతం కొత్తవేనని తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలో




కంపెనీ నగదు ప్రవాహం 410 కోట్ల డాలర్లకు పెరిగింది. కంపెనీ చరిత్రలోనే ఇది అత్యధికమని ఇన్ఫీ సీఎఫ్ఓ జయేశ్ సంఘ్రుజ్కా తెలిపారు. కంపెనీల కొనుగోలు: తాజాగా రెండు కంపెనీలను చేజిక్కించుకున్నట్లు ఇన్ఫోసిస్ ప్రకటించింది. ఆస్ట్రేలియాకు చెందిన సైబర్ సెక్యూరిటీ సేవల సంస్థ 'ది మిస్సింగ్ లింక్'ను 9.8 కోట్ల ఆస్ట్రేలియన్ డాలర్లకు (సుమారు రూ.532 కోట్లు) కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. కాగా, అమెరికాలోని హ్యూస్టన్, టెక్సాస్ కేంద్రాలుగా కార్యకలాపాలు సాగిస్తున్న టెక్నాలజీ అండ్ బిజినెస్ కన్సల్టింగ్ కంపెనీ ఎంఆర్ఈ కన్సల్టింగ్‌ను సైతం 3.6 కోట్ల డాలర్లకు (దాదాపు రూ.307.4 కోట్లు) కొనుగోలు చేసేందుకు డీల్ కుదుర్చుకున్నట్లు ఇన్ఫీ వెల్లడించింది. ఈ జూన్ కల్లా పూర్తికానున్న ఈ రెండు డీల్స్.. పూర్తిగా నగదు రూపంలో జరగనున్నాయి. గత ఆర్థిక సంవత్సరానికిగాను వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.22 తుది డివిడెండ్ చెల్లించాలని ఇన్ఫోసిస్ బోర్డు ప్రతిపాదించింది. తుది డివిడెండ్‌తో కలిపి గత ఆర్థిక సంవత్సరం మొత్తానికి కంపెనీ చెల్లించే డివిడెండ్ 2023-24 చెల్లింపుల కంటే 13.2 శాతం అధికం. తుది డివిడెండ్ చెల్లింపుల ద్వారా కంపెనీ సహ-వ్యవస్థాపకులు ఎన్ఆర్ నారాయణ మూర్తి 17 నెలల మనవడు ఏకాగ్రహ్ రోహన్ మూర్తికి రూ.3.3 కోట్లు లభించనున్నాయి.

# టారిఫోన్మాదంతో అమెరికాకూ ముప్పే..

ట్రంప్ వాణిజ్య విధానాలతో అమెరికాకు తీవ్ర పరిణామాలు తప్పవని స్వయంగా ఆ దేశ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ జోరోమ్ పావెల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ అవలంభిస్తోన్న అధిక టారిఫ్‌ల విధానంతో అమెరి కాకు తీవ్ర ముప్పేనని అన్నారు. చికాగోలో జరిగిన ఓ కార్యక్రమంలో పావెల్ మాట్లాడుతూ.. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉన్నాయన్నారు. వీటి గురించి ఎలా ఆలోచించాలో కూడా అర్థం కావట్లేదన్నారు. సుంకాల పెంపుతో ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకోనుందని హెచ్చరించారు. ట్రంప్ పాలనలో విధానపరమైన మార్పులు తమ కేంద్ర బ్యాంక్‌ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలపై భారీ స్థాయిలో సుంకాలతో ట్రంప్ ప్రపంచ వాణిజ్య యుద్ధానికి తెర లేపారు. దీనివల్ల యుఎస్‌లోని కంపెనీలు, పరిశ్రమలపైనా పెను ప్రభావం పడనుండటంతో ట్రంప్ ఆర్థిక విధానాలపై స్వదేశంలోనూ పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవు తున్నాయి. ఈ నేపథ్యంలో పావెల్ వ్యాఖ్యలకు మరింత విశేషం నెలకొంది. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని పావెల్ పేర్కొన్నారు. టారిఫ్‌లను ఇలా పెంచుకుంటూ పోతే ప్రజలు కూడా మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అటు ఆర్థిక మాంద్యం కూడా మొదలవుతుందని విశ్లేషించారు. స్టాక్ మార్కెట్లు కూడా తీవ్ర ఊగిసలాటకు లోనవుతా యన్నారు. ఉపాధి కల్పన, ద్రవ్యోల్బణ నియంత్రణ వంటి ఫెడ్ లక్ష్యాలకు ట్రంప్ సుంకాలు ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలపై ఏప్రిల్ 2న ట్రంప్ అధిక సుంకాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. వివిధ దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత,




అమెరికాలోనూ ఆందోళనలు చోటు చేసుకోవడంతో ట్రంప్ తన నిర్ణయాన్ని 90 రోజుల పాటు వాయిదా వేసుకున్నారు. చైనాపై మాత్రం భారీస్థాయిలో సుంకాలు పెంచుకుంటూ పోతున్నారు. రెండు అగ్రదేశాల మధ్య సుంకాల పోరు ప్రపంచ దేశాలను బెంబేలెత్తిస్తున్నాయి.

# స్పోర్ట్స్

# అభి జేబులు చెక్ చేసిన సూర్య భాయ్!

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య గురువారం వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ జేబులను ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ తనిఖీ చేయడం చర్చనీయాంశమైంది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో సెంచరీ బాదిన అభిషేక్ శర్మ.. అనంతరం జేబులోంచి ఓ నోట్ తీసి సంబరాలు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ నోట్‌లో ఈ శతకం ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ అంకితమని అభిషేక్ శర్మ రాసుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతీ మ్యాచ్‌కు అభిషేక్ శర్మ.. ఈ నోట్‌ను జేబులో పెట్టుకొని బరిలోకి దిగాడని మ్యాచ్ అనంతరం ట్రావిస్ హెడ్ తెలిపాడు. ఎట్టకేలకు పంజాబ్‌పై సెంచరీ సాధించి.. తనదైన నోట్ సెలబ్రేషన్స్ చేసుకున్నాడని చెప్పాడు. ఈ సెలబ్రేషన్స్ నేపథ్యంలోనే అభిషేక్ శర్మ.. నిన్నటి మ్యాచ్‌లోనూ అలాంటి నోట్ ఏమైనా రాసుకొచ్చాడా? అని సూర్యకుమార్ యాదవ్ చెక్ చేయడం నవ్వులు పూయించింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అయితే ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ(28 బంతుల్లో 7 ఫోర్లతో 40) నిరాశపర్చాడు. దాంతో ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 162 పరుగులు మాత్రమే చేసింది. అభిషేక్ శర్మ, హెన్రీచ్ క్లాసెన్(28 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 37) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ముంబై బౌలర్లలో విల్ జాక్స్(2/14) రెండు వికెట్లు తీయగా.. ట్రెంట్ బౌల్ట్, జస్‌ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం ముంబై ఇండియన్స్ 18.1 ఓవర్లలోనే 6 వికెట్లకు 166 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. విల్ జాక్స్(26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 36), ర్యాన్ రికెల్టన్(23 బంతుల్లో 5 ఫోర్లతో 31) టాప్ స్కోరర్లుగా నిలిచారు. సన్‌రైజర్స్ బౌలర్లలో ప్యాట్ కమిన్స్(3/26) మూడు వికెట్లు తీయగా.. ఇషాన్ మలింగా(2/36) రెండు వికెట్లు పడగొట్టాడు. హర్షల్ పటేల్‌కు ఓ వికెట్ దక్కింది.



## నేనైతే 20 ఏండ్ల నిషేధం పడేది!
## డోపింగ్‌లో వివక్షపై సెరెనా విలియమ్స్



ప్రపంచ టెన్నిస్‌లో పురుషులతో పోల్చితే మహిళలకు డోపింగ్ శిక్షల్లోనూ వివక్ష కొనసాగుతుందని టెన్నిస్ దిగ్గజం, అమెరికా స్టార్ సెరెనా విలియమ్స్ వ్యాఖ్యానించారు. పురుషుల సింగిల్స్ వరల్డ్ నం.1 జానిక్ సినర్ ఇటీవల డోపింగ్‌లో పట్టుబడగా.. వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (వాడా) కేవలం 3 నెలల నిషేధంతో రాజీపడింది. కండరాల ఎదుగుదలకు తోడ్పడే 'క్లోస్టోబాల్' ఉత్ప్రేరకం అవశేషాలు సినర్ శాంపిల్‌లో బయటపడ్డాయి. వాడా నిషేధంతో సినర్ అప్పీల్‌కు వెళ్లగా.. తర్వాత జరిగిన ఒప్పందంలో భాగంగా మూడు నెలల నిషేధాన్ని అంగీకరించాడు. డోపింగ్ అంశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటకీ వరల్డ్ నం.1 సినర్‌కు ప్రత్యేక మినహాయింపులు ఇవ్వటంపై సెరెనా విలియమ్స్ విమర్శలు గుప్పించింది. మసాజ్ థెరపిస్ట్ చికిత్స సమయంలో చేతి వేలికి గాయం కాగా.. అప్పుడు వాడిన ఔషధం కారణంగానే తన శాంపిల్‌లో క్లోస్టోబాల్ అవశేషాలు కనిపించాయని సినర్ వాదించిన సంగతి తెలిసిందే. 'నాకు సినర్ అంటే ఇష్టం. టెన్నిస్ అంటే ఇష్టం. ఈ స్పోర్ట్‌లో అతడు గొప్ప ఆటగాడు. నేను ఎవరినీ కిందకు దించాలని అనుకోవటం లేదు. మెన్స్ టెన్నిస్‌కు సినర్ అవసరం ఎంతో ఉంది. కానీ అదే (డోపింగ్) నేను చేస్తే..కచ్చితంగా 20 ఏండ్ల నిషేధం పడేది. నిజాయితీగా చెబుతున్నా.. నా గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ వెనక్కి తీసుకునే వారు' అని సెరెనా విలియమ్స్ టైమ్స్ మ్యాగజిన్‌తో తెలిపింది. మహిళల టెన్నిస్‌లో మాజీ వరల్డ్ నం.1 ఇగా స్వైటెక్, సిమోన హలెప్‌లు సైతం డోపింగ్‌లో పట్టుబడి నిషేధం ఎదుర్కొన్నా.. అప్పీల్‌తో వ్యవధి కాలం గరిష్టంగా కుదించుకున్నారు. సినర్ వివాదంతో స్వైటెక్, హలెప్ అంశం సైతం విమర్శకులు చర్చకు తీసుకొస్తున్నారు. 23 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ సాధించిన సెరెనా విలియమ్స్ చివరగా 2022 యుఎస్ ఓపెన్‌లో రాకెట్ పట్టుకుంది. ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఆటకు దూరం కావటం బాధగా ఉందని సెరెనా విలియమ్స్ వాపోయింది.

# ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్‌కు భారీ జరిమాన

ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రెండు జట్లు 188 పరుగులు చేయడంతో.. మ్యాచ్ డ్రా అయింది. దీంతో సూపర్ ఓవర్ నిర్వహించారు. ఈ సూపర్ ఓవర్‌లో అద్భుతంగా రాణించిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఘన విజయం సాధించింది. కాగా ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్‌కు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. అతనిపై ఐపీఎల్ కౌన్సిల్ 25 శాతం జరిమానా విధించింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గాను... మునాఫ్ పటేల్ కు మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించినట్లు ఈ మేరకు ఐపీఎల్ కౌన్సిల్ అధికారిక ప్రకటన చేసింది. డ్రింక్స్ బ్రేక్‌లో తమ ఆటగాళ్లకు మెసేజ్ ఇచ్చేందుకు ఢిల్లీ రిజర్వ్ ఆటగాడిని మైదానంలోకి వెళ్లమని మునాఫ్ పటేల్ చెప్పాడు. అయితే అతడిని బౌండరీ లైన్ వద్ద ఉన్న ఫోర్త్ అంపైర్ అడ్డుకున్నాడు. ఈ క్రమంలోనే అక్కడి అంపైర్‌తో మునాఫ్ వాగ్వాదానికి దిగాడు. ఈ కారణం వల్లే బీసీసీఐ జరిమానా విధించినట్లు తెలుస్తోంది.



# చెప్తే అర్థం కాదా? వాడితో నన్ను కలుపుతావేంటి? సిగ్గుగా లేదా? నటి ఫైర్



బాలీవుడ్ నటి అమృత అరోరా సోదరి, నటి ప్రీతిక రావు ఓ నెటిజన్‌పై భగ్గుమంది. వద్దంటున్నా వినకుండా నటుడు హర్షద్ అరోరాతో కలిసున్న వీడియోను పదేపదే షేర్ చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. ఒకసారి చెప్తే అర్థం కాదా? అంటూ విరుచుకుపడింది. హర్షద్ అరోరా, ప్రతీక రావు బెయింటెహా సీరియల్‌లో కలిసి నటించారు. అందులోని సీన్లను ఓ అభిమాని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. అవి ప్రీతికకు నచ్చలేదు. వాటిని తీసేయమని కోరింది. దీంతో సదరు అభిమాని.. పదేళ్ల క్రితం మీరు అతడితో కలిసి నటించినప్పుడు లేని బాధ ఇప్పుడెందుకు? అని ప్రశ్నించాడు.

**బుర్ర లేదా? చెప్తే అర్థం కాదా?**

అందుకామె.. ఓరి నీ తెలివితక్కువవాడా.. నీకేం చెప్పినా అర్థం కాదు. కొన్ని సన్నివేశాలు సడన్‌గా చెప్పి చేయమంటారు. అందుకే నేను టీవీలో అలాంటి సీన్లలో నటించాను. అంతమాత్రానికి ఆ సీన్ వీడియోలను పదేపదే షేర్ చేయాల్సిన అవసరం ఏంటి? నిన్ను చూస్తే సిగ్గుగా ఉంది. ఇండస్ట్రీలో కొత్తగా ఎవరొస్తే వారితో పడక పంచుకునే వ్యక్తి తను.. అలాంటివాడితో కలిసి నటించిన వీడియోలు పోస్ట్ చేయొద్దని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవే.. నా మనసుకు నచ్చని పని చేస్తున్నావు. అందుకు కర్మ అనుభవిస్తావ్. బెయింటెహా సీరియల్‌లో 95 శాతం వరకు సాధారణ సీన్లే ఉంటాయి. కేవలం 5 శాతం మాత్రమే ఎక్కువ సాన్నిహిత్యంతో ఉన్న సన్నివేశాలున్నాయి. నా మాట లెక్క చేయకుండా వాటిని షేర్ చేస్తూనే ఉన్నావ్.. ఇంతకింతా అనుభవిస్తావ్ అని శపించింది. ఈ చాటింగ్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బెయింటెహా సీరియల్ 2013లో ప్రసారమైంది. ఇందులో ప్రీతిక- హర్షద్ జంటగా నటించారు. అప్పట్లో ఈ ధారావాహిక విజయవంతంగా కొనసాగింది. తర్వాత ప్రీతిక.. లవ్ కా హై ఇంతేజార్, లాల్ ఇష్క్ వంటి సీరియల్స్ చేసింది.

# నెల తిరగకుండానే ఓటీటీలో రిలీజైన తెలుగు మూవీ.. ఎక్కడంటే?



వాహనానికి కూడా జీవితం ఉంటే ఎలా ఉంటుంది? అన్న ఆలోచనలో నుంచి పుట్టిందే టుక్ టుక్ మూవీ హర్ష రోషన్ కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, నిహాల్ కోదాటి, తెలుగమ్మాయి శాన్వీ మేఘన ప్రధాన పాత్రల్లో నటించారు. పూరీ జగన్నాథ్ దగ్గర రచయితగా పని చేసిన సుప్రీత్ కృష్ణ దర్శకత్వం వహించారు. ఆర్‌వైజీ సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీ రాములరెడ్డి నిర్మించారు.

గత నెలలో థియేటర్లలో.. ఇప్పుడు ఓటీటీలో

మార్చి 21న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హర్ష రోషన్ హీరోగా నటించిన కోర్ట్ ఘన విజయం సాధించడంతో ఆ ప్రభావం ఈ సినిమాపై కూడా ఉంటుందనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం రాబట్టుకోలేకపోయింది. అయితే నటీనటుల పర్ఫామెన్స్‌కు మాత్రం మంచి మార్కులు పడ్డాయి. తాజాగా ఈ సినిమా నెల తిరగకుండానే ఓటీటీలోకి వచ్చేసింది. ఎటువంటి ముందస్తు ప్రకటన లేకుండా సైలెంట్‌గా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమ్ అవుతోంది.

**కథేంటంటే?**


ముగ్గురు టీనేజ్ కుర్రాళ్లు (హర్ష్ రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు) డబ్బు కోసం వినాయకుడి విగ్రహం పెట్టి వినాయకచవితి చేస్తారు. వినాయక నిమజ్జనానికి బండి దొరకకపోవడంతో ఓ పాత స్కూటర్‌ను తెచ్చుకుని ముగ్గురూ కూర్చునే టుక్ టుక్ బండిలా తయారు చేస్తారు. ఆ బండిలోనే వినాయకుడి నిమజ్జనం ఊరేగింపు చేస్తారు. ఆ తెల్లవారు నుంచి ఆ బండి దానంతటదే ఆన్ అవుతుంది. తిరుగుతుంది. దీంతో ఆ స్కూటర్‌లో దేవుడు ఉన్నాడని భావిస్తారు. మరి నిజంగానే అందులోకి దేవుడు ప్రవేశించాడా? లేక ఆత్మనా? అసలు ఆ ఆత్మ ఎవరిది? ఆ స్కూటర్‌ను ఏం చేశారు? అనేది తెలియాలంటే ఓటీటీలో సినిమా చూడాల్సిందే!



# 'కేసరి 2' ఇంట్రో మిస్ అవ్వకండి..

## అభిమానులకు అక్షయ్ రిక్వెస్ట్

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'కేసరి చాప్టర్ 2' అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ జలియన్ వాలాబాగ్ అనేది ట్యాగ్‌లైన్. మాధవన్, రెజీనా కసాండ్రా, అనన్య పాండే కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు కరణ్ సింగ్ త్యాగీ దర్శకత్వం వహిస్తుండగా.. ధర్మ ప్రొడక్షన్ బ్యానర్‌పై కరణ్ జోహార్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సమ్మర్ కానుకగా ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమాకు సంబంధించి అభిమానులకు ఒక రిక్వెస్ట్ చేశాడు అక్షయ్ కుమార్. ఈ సినిమా చూసేవారు ఇంట్రో మిస్ అవ్వకండంటూ తెలిపాడు. ఈ సినిమా చూడటానికి వచ్చే వారందరికీ నా విజ్ఞప్తి ఏమిటంటే.. దయచేసి 'కేసరి 2' ఇంట్రో మిస్ అవ్వకండి. ఈ సినిమాలోని మొదటి 10 నిమిషాలు చాలా ముఖ్యమైనవి. మీ కెమెరా ద్వారా ఇది ప్రతి ఒక్కరికీ చేరుతుందని నాకు నమ్మకం ఉంది. ఈ సినిమా చూడాలని నిర్ణయించుకున్నవారు ఆలస్యంగా రాకూడదని తెలుసుకోవాలి. సరైన సమయంలో రావాలి. ఈ సినిమా యొక్క కథ ఆ 10 నిమిషాలు నుంచే ప్రారంభమవుతుందంటూ అక్షయ్ చెప్పుకోచ్చాడు.



# ఉత్తరాఖండ్‌లో నా పేరుతో గుడి ఉంది

## ఊర్వశీ రౌతేలా

బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా మరోసారి తన వ్యాఖ్యలతో ఆన్‌లైన్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల 'డాకు మహారాజ్' సినిమాతో నవ్వులపాలైన ఈ నటి, ఇప్పుడు నమ్మశక్యం కాని మరో వాదనను తెరపైకి తెచ్చింది. సన్నీ డియోల్, రణదీప్ హుడా నటించిన 'జాట్' సినిమాలో ఒక ఐటమ్ సాంగ్ చేసిన ఊర్వశి, తాజాగా తన పేరుతో ఉత్తరాఖండ్‌లో ఒక గుడి ఉందని, ఇప్పుడు దక్షిణ భారతదేశంలో కూడా తన పేరుతో ఒక గుడిని నిర్మించాలని కోరుకుంటున్నట్లు చెప్పింది. ఉత్తరాఖండ్‌లో నా పేరుతో టెంపుల్ ఉంది. మీరు బద్రీనాథ్ టెంపుల్‌కి వెళ్లినప్పుడు, సరిగ్గా దాని పక్కనే అది మీకు కనిపిస్తుంది. ప్రజలు ఆ గుడిలో ప్రార్థనలు చేస్తారని, ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు కూడా తనను ప్రార్థిస్తారని అలాగే తన ఫోటోలకు పూలమాలలు వేసి 'దండమమాయి' అని కోలుస్తారని ఊర్వశి చెప్పింది. నా కోరిక ఏమిటంటే.. గత ఒకటిన్నర సంవత్సరాల వ్యవధిలో మెగాస్టార్ చిరంజీవితో పాటు పవన్ కళ్యాణ్, బాలకృష్ణలతో కలిసి నటించాను. వారికి దక్షిణాదిలో గుళ్లు ఉన్నట్లే.. నా అభిమానుల కోసం కూడా దక్షిణ భారతంలో గుడి ఉండాలని నా కోరిక అని ఊర్వశి చెప్పుకోచ్చింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com